సంచలన వార్తా పత్రిక
లీడర్
SANCHALANA VAARTHA PATRIKA LEADER

ఆదివారం • 6 జనవరి 2019 । సంపుటి : 21 సంచిక : 162 । ఎడిటర్ : వి.వి.రమణమూర్తి । 8 పేజీలు । వెల : రూ. 2.00
Published from Visakhapatnam, Rajahmundry and Hyderabad

రాష్ట్రాభివృద్ధికి టీడీపీ అంకితం

శ్రీకాకుళంలో జన్మభూమి సభలో చంద్రబాబు



రాజాం: రాష్ట్రంలో నిరంతర అభివృద్ధికి బాటలు వేస్తోంది తెలుగుదేశం ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పారు. శనివారం చంద్రబాబు శ్రీకాకుళం జిల్లాలో పర్యటించారు. జిల్లాలోని రాజాం మండలం పొగిరిలో నిర్వహించిన జన్మభూమి- మా ఊరు కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పొగిరి గ్రామస్థులతో సీఎం చంద్రబాబు మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టామని, వాటి ఫలితాలను కూడా అధికశాతం ప్రజలు పొందుతున్నారని తెలిపారు. రాష్ట్రాన్ని అన్ని రకాలుగా ప్రగతి మార్గాన నడిపేందుకు తాను చేస్తున్న కృషికి ప్రతీ ఒక్కరూ సహకరించాలని చంద్రబాబు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ మంత్రి కిమిడి కళా వెంకటరావు, కేంద్ర మాజీ మంత్రి పి అశోక్‌గజపతి రాజు, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరపు రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేరుస్తాం

ఇదిలా ఉండగా, సొంత ఇల్లు లేని ప్రతి ఉద్యోగికీ గృహ వసతి కల్పించి వారి సొంతిటి కల నెరవేరుస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. ప్రభుత్వ సేవల ద్వారా ప్రజా సేవచేసే ప్రతి ఉద్యోగికీ సొంత ఇల్లు ఉండాలని ఆయన తేల్చి చెప్పారు. ఉద్యోగుల ఇళ్ల నిర్మాణానికి భూములు గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అపార్ట్‌మెంట్లు నిర్మించి అందులో వారికి ఫ్లాట్లు కేటాయించాలని సూచించారు. జన్మభూమి కార్యక్రమంపై కలెక్టర్లు, నోడల్ అధికారులు, ప్రజాప్రతినిధులతో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర ప్రగతికి ప్రజలు, ఉద్యోగులే

మిగతా 2లో



శ్రీ చైతన్య అడ్డగోలు దోపిడీ

'ఇంటర్'అడ్మిషన్‌లంటూ కేష్ కౌంటర్ ప్రారంభం

టెన్త్ విద్యార్థులకు టార్గెట్లు... ఫీజులపైనే పేరెంట్స్ బెంగ

ఒక్కొక్కరి నుంచి రూ.5 వేలు చొప్పున వసూళ్లు

ఇవ్వనివారికి వేధింపులు

బెంబేలెత్తిపోతున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : మీరు ఒక ఆకు తింటే మేం... రెండాకులు తింటామంటున్నారు శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం. కార్పొరేట్ విద్యా సంస్థలు కనివినీ ఎరగని రీతిలో ఈసారి తమ విద్యా సంస్థల్లో చదువుతూ పబ్లిక్ పరీక్షలకు సిద్ధమౌతున్న విద్యార్థులను టార్గెట్‌గా చేసుకొని ఇప్పటి నుంచే ఇంటర్‌లో ప్రవేశానికి అడ్మిషన్లు ప్రారంభించేసిన సంగతి తెలిసిందే. పరీక్షలు పూర్తయితే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తమ చేజారిపోతారని భావించిన యాజమాన్యం, వారి గుప్పెట్లోనే విద్యార్థులను వుంచుకునే విధంగా వారిని అడ్డంగా పెట్టుకొని తమ విద్యావ్యాపార సామ్రాజ్యాన్ని మరింత విస్తరించుకునే విధంగా పావులు కదుపుతున్నట్టు తెలుస్తోంది. ఫీజులు వ్యామోహంలో పడిన కార్పొరేట్ విద్యా సంస్థలు ఏదో ఒక నెపంతో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల నుండి ఫీజులు గుంజుతున్నాయనడానికి మరో కొత్త మార్గాన్ని ఈ ఏడాది నుంచే ప్రవేశంలోకి తెచ్చారన్నది కూడా తెలుస్తోంది. ఈ వ్యవహారం చాలా కాలంగానే వున్నప్పటికీ, అది గుట్టుచప్పుడు కాకుండా సాగిపోయింది. అయితే ఈ సారి కార్పొరేట్ విద్యా సంస్థలు ఇంటర్ అడ్మిషన్‌లు విషయంలో మరీ అతిగా వ్యవహరించడం, విద్యార్థులు, తల్లిదండ్రులను వేధించే క్రమంలో విసిగిపోయిన పేరెంట్స్ యాజమాన్యాల నిరంకుశ పోకడలపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఈ సంగతి బాహ్య ప్రపంచానికి తెలుస్తోంది. ఇంతవరకు కార్పొరేట్ విద్యా సంస్థల మధ్య ఫలితాలు, ర్యాంకుల విషయంలోనే పోటీ వుందని అందరూ భావిస్తున్నారు, .కాని ఫీజులు వసూళ్ల విషయంలో కూడా తామేమీ తక్కువతినలేదంటూ నిరూపించుకుంటున్నాయి శ్రీచైతన్య విద్యా సంస్థలు. టెన్త్ విద్యార్థులు ఇంటర్‌లో చేరేందుకు విధిగా ఫీజులు కట్టాలని ఒక వైపు "నారాయణ" విద్యా సంస్థలు విద్యార్థులు, తల్లిదండ్రులపై ఒత్తిడి తెచ్చి, ఇంటర్నెల్ మార్కులు పేరిట తెగ హడావిడీ చేస్తూ ఒక్కొక్కరి నుంచి రూ.3,500 చొప్పున వసూళ్లు చేస్తున్న విషయం బయటపడిన సంగతి తెలిసిందే. అయితే ఇప్పుడు తాజాగా "శ్రీ చైతన్య"విద్యా సంస్థలు కూడా తమ సత్తా చాటేలా పావులు కదుపుతోంది. ఇందులో భాగంగా ఒక్కోవిద్యార్థి నుండి 5 వేల రూపాయలు చొప్పున వసూళ్లు చేస్తున్నారు. ఇదేంటని ప్రశ్నిస్తే ఆయా విద్యార్థులను ఇరకాటంలో పెడతామంటూ బ్లాక్ మెయిలింగ్ ధోరణితో వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు రోజులు వ్యవధే వుండడం, విద్యార్థులు సైతం రాత్రి,పగలు చదువుపైనే ధ్యాస పెట్టడం, తల్లిదండ్రులు సైతం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ పరీక్షలపై బెంగపెట్టుకోగా, శ్రీచైతన్య విద్యా సంస్థ యాజమాన్యాలు మాత్రం ఆయా విద్యార్థుల విద్యా ప్రమాణాలు, వారికి పరీక్షలకు తయారుచేయాల్సిన ఆవశ్యకతను వదిలేసి, పేరెంట్స్, విద్యార్థులపై ఫీజులు రుద్దుతూ వారిని మానసికంగా ఇబ్బందులు పెట్టేలా వ్యవహరించడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో పరీక్షల్లో తమ పిల్లలకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేస్తారోనని భయపడి కొందరు పేరెంట్స్ అప్పో,సప్పో చేసి ఫీజులు చెల్లించేస్తుండగా, మరి కొందరు మాత్రం సందిగ్ధంలో పడ్డారు. చాలా మంది ఉద్యోగులు తమ పిల్లలను శ్రీచైతన్యలో చదవిస్తున్నారు. అయితే వారిలో చాలా మంది ఈ విద్యా సంవత్సరంలో బదిలీ అయ్యే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. అలాంటప్పుడు ముందుగా ఇంటర్ చదివేందుకు ఫీజులు చెల్లిస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఇక తాము

మిగతా 2లో

అడ్డం తిరిగిన సిట్

ఎన్ఐఏకు సహాయ నిరాకరణ • సెలవులో విశాఖ సీపీ లడ్డా

జగన్‌పై హత్యాయత్నం కేసులో ట్విస్ట్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డిపై జరిగిన హత్యాయత్నం కేసు విషయంలో చంద్రబాబు సర్కార్ ప్రతిష్టకు పోతోందా, ఏకంగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) చేతుల్లోకి ఈ కేసు వెళ్లిపోవడాన్ని జీర్ణించుకోలేక పోతోందా, అంటే సమాధానం అవుననే వస్తోంది. ఈ కేసు విషయంలో ఇప్పటికే పార్టీ నాయకులు ఘాటుగానే స్పందిస్తున్నారు. ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం చేస్తోందంటూ విమర్శలు సంధిస్తున్నారు. ఈ కేసు విషయంలో సుప్రీంకోర్టుకు వెళ్లే ఆలోచనను కూడా ప్రభుత్వం చేస్తోందని, అప్పీలుకు వెళ్లే అవకాశాలు ఉన్నాయని వినిపిస్తోంది. ఇదిలా ఉండగా, జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసును విచారించేందుకు నేషనల్ ఇన్విస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్ఐఏ) రంగంలోకి దిగింది. హైకోర్టు ఆదేశాల మేరకు తాజాగా విశాఖపట్నం చేరుకున్న ఎన్ఐఏ అధికారులు కేసు వివరాలను, ఆధారాలను అప్పగించాలని సిట్ అధికారి నాగేశ్వరరావును కోరారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం అనుమతి లేకుండా తాము వివరాలు అందించలేమని ఆయన స్పష్టంగా చెప్పేశారని భోగట్టా.

మిగతా 2లో

రణరంగంగా కేరళ

మూడో రోజూ ఆందోళనలే



తిరువనంతపురం : వరుసగా మూడో రోజు శనివారం కేరళ రణరంగాన్ని తలపిస్తోంది. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి మహిళలకు ప్రవేశం కల్పించడంపై హిందూ సంస్థలు చేపట్టిన ఆందోళనలు శనివారం కూడా కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు పోలీసులు 1800 మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు. కాగా.. కన్నూర్లోని ఇరిత్తి ప్రాంతంలో సీపీఎం పార్టీకి చెందిన కార్యకర్తపై శుక్రవారం అర్ధరాత్రి సమయంలో కొందరు ఆందోళనకారులు దాడికి దిగారు. కత్తితో పొడిచారు. ఈ ఘటనలో గాయపడిన కార్యకర్తను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. ఇక ఎమ్మెల్యే ఏఎన్ షంషీర్ ఇంటిపై కూడా దాడి జరిగింది. తలస్సెరీ ప్రాంతంలో బీజేపీ ఎంపీ వి. మురళీధరన్ నివాసంపై బాంబులు విసిరారు. ఆ సమయంలో ఎంపీ కుటుంబసభ్యులు ఇంట్లో నిద్రిస్తున్నారు. అయితే ఈ ఘటనలో ఎంపీ కుటుంబసభ్యులకు ఎలాంటి హానీ జరగలేదు. శనివారం తెల్లవారుజామున స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి ఆందోళనకారులు నిప్పుపెట్టారు. కోజికోడ్ జిల్లాలోనూ సీపీఎం, బీజేపీ కార్యకర్తల మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. శనివారం ఉదయం వరకు ఆందోళనలు ఏ మాత్రం సద్దుమణుగలేదు. దీంతో ఉద్రిక్తత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పోలీసులు నిషేధాజ్ఞలు విధించారు. కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయాన్ని 50ఏళ్ల వయసులోపు మహిళలు ఇద్దరు గత బుధవారం దర్శించుకున్నారు. మహిళల ప్రవేశాన్ని వ్యతిరేకిస్తూ కేరళ వ్యాప్తంగా హిందూ సంఘాలు ఆందోళన చేపట్టాయి. గత గురువారం నుంచి ఈ ఆందోళనలు కొనసాగుతున్నాయి. రాష్ట్రంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ప్రధాని మోదీ కేరళ పర్యటన వాయిదా పడింది. ఆయన ఈ నెల 6న పథనంథిట్టకు రావాల్సి ఉంది. కాగా, కేరళలో ఆరెస్సెస్, బీజేపీ నేతలు విధ్వంసం సృష్టిస్తున్నారని సీపీఐ నేత నారాయణ మండిపడ్డారు.

మిగతా 2లో



బ్రహ్మకుమారీస్ "హార్మోని హౌస్" ప్రారంభోత్సవం

ఘనంగా రజతోత్సవ సంబరాలు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మహారాణిపేట బ్రహ్మకుమారీల సేవాకేంద్రం ఆధ్వర్యంలో నాలుగు అంతస్థుల రాజయోగభవనం హార్మోని హౌస్ ప్రారంభోత్సవం శనివారం ఉదయం 11 గంటలకు అత్యంత ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమ ప్రారంభోత్సకార్యక్రమంలో బ్రహ్మకుమారీల అంతర్జాతీయ ముఖ్య సంచాలకురాలు రాజయోగిని జానకి దాదీ, సంతోషి దాదీ,కులదీప్, బికె శివలీల, రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, బికె వేణి, బికె సీత, బికె శశికళ, రజని, బికె అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రముఖ ప్రతినిధులద్వారా ఉదయం ఆరుగంటలనుంచి ఏడున్నర గంటలవరకు ఎంతోమంది నగరపురప్రముఖులతో దాదీ ఆశీర్వాదాల కార్యక్రమం జరిగింది.

నన్ను అంతమొందించేందుకు కుట్ర

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా సంచలన వ్యాఖ్యలు



గుంటూరు: తన ఇంటి ముందు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధర్నా చేయడాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ ఖండించారు. తనను అంతమొందించేందుకే తెలుగుదేశం కార్యకర్తలు వచ్చారంటూ ఆరోపించారు. గుంటూరులో టీడీపీ, బీజేపీ కార్యకర్తల ఘర్షణ అనంతరం కన్నా లక్ష్మీనారాయణ శనివారం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. శుక్రవారం కాకినాడలో వినతిపత్రం ఇవ్వడానికి వెళ్లిన బీజేపీ కార్యకర్తల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమర్యాదకరంగా వ్యవహరించారని కన్నా ఆరోపించారు. బీజేపీ మహిళా కార్పొరేటర్ను ఫినిష్ చేస్తామని సీఎం హెచ్చరించడాన్ని ఆక్షేపించారు. సీఎం ఎక్కడికి వెళ్లినా బీజేపీ కార్యకర్తలను అరెస్టులు చేయిస్తున్నారని, రాష్ట్రంలో అరాచక పాలన నడుస్తోందని ఆరోపించారు. ఈ అంశంపై కేంద్ర హోంమంత్రికి, గవర్నర్కు ఫిర్యాదు చేస్తామని కన్నా చెప్పారు.

జగమే మాయ!



మత్స్యకారులకు బాబు మోసం

వైసీపీ బీసీ అధ్యయన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణమూర్తి



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మత్స్యకారులను ఎస్టీల్లో చేర్చుతానని నమ్మబలికి వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వ ఏర్పాటు అనంతరం వారికి అన్యాయం చేశారని వైసీపీ బీసీ అధ్యయన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి విమర్శించారు. మత్స్యకారులకు న్యాయం జరగాలంటే వైసీపీ అధ్యక్షుడు జగన్మోహనరెడ్డితోనే సాధ్యమని తెలిపారు. శనివారం స్థానిక వైసీపీ

మిగతా 2లో

సంచలన వార్తాపత్రిక
లీడర్
క్లాసిఫైడ్స్

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు. - మేనేజ్‌మెంట్

విశాఖపట్నం | ఆదివారం 6-1-2019 | Minimum 1 week రోజుకి రూ.60/- మాత్రమే Size : 1x3
CONTACT : 92466 11999 | 5% GST EXTRA

అడ్డం తిరిగిన సిట్

(మొదటిపేజీ తరువాయి)

దీంతో ఎన్ఐఏ అధికారులు ఏం చేస్తారన్నది అర్థం కావడంలేదు. రాష్ట్ర ప్రభుత్వం అనుమతి కోసం వేచి చూస్తున్నామని సిట్ పోలీసులు తెలిపారు. కాగా, రెండు రోజుల క్రితం హడావుడిగా మీడియా ముందుకు వచ్చి జగన్‌పై హత్యాయత్నం కేసు కేవలం ప్రచారం మాత్రమేనని చెప్పుకొచ్చి ఫైల్‌ను క్లోజ్ చేసిన నగర పోలీస్ కమిషనర్ మహేష్‌చంద్రలడ్డా ప్రస్తుతం సెలవులో ఉండడం గమనార్హం. ఈ కేసు విషయంలో కీలకమైన అధికారిగా ఉన్న లడ్డా ఈ నెల 8వ తేదీ వరకూ సెలవులోనే ఉంటారని తెలుస్తోంది. అంటే ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఉంటేనే తప్ప కేసు వివరాలు ఇవ్వమని విశాఖ పోలీసులు చెబుతూంటే, ఏకంగా నగర పోలీస్ కమిషనర్ సెలవులో వెళ్లిపోవడం పలు సందేహాలకు తావు ఇస్తోంది. ఓ వైపు హైకోర్టు ఈ కేసును ఎన్ఐఏకు అప్పగిస్తూ తీర్పు చెబితే విశాఖ పోలీసులు మాత్రం తమకేం పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. మొత్తం మీద హైకోర్టు ఆదేశించినా స్థానిక పోలీసులు ఎన్ఐఏ విచారణకు సహకరించడం లేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. మరి, రాజకీయంగా దుమారం రేపిన ఈ కేసు మరెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

టీడీపీ అంకితం

(మొదటిపేజీ తరువాయి)

రథాలు అని ముఖ్యమంత్రి కొనియాడారు. ఇరువర్గాల సంక్షేమమే లక్ష్యంగా అనేకం చేశామని గుర్తుచేశారు. 30, 40 ఏళ్లు హైదరాబాద్‌తో అనుబంధం వదులుకుని ఉద్యోగులు, న్యాయవాదులు ఇక్కడికి వచ్చినందున వారు నిలదొక్కుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ జన్మభూమిలో ఫిర్యాదుల సంఖ్య సగం వరకు తగ్గిందని ముఖ్యమంత్రి సంతోషం వ్యక్తంచేశారు. ప్రజల భాగస్వామ్యం రెట్టింపు అయ్యిందని చెప్పారు. ప్రజల్లో సంతృప్తే ఇందుకు కారణంగా అభివర్ణించారు. రేషన్, పెన్షన్, ఇళ్ల కోసం వచ్చే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. చుక్కల భూమి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని పునరుద్ఘాటించారు. ఏళ్లుగా రైతులను సతమతం చేస్తున్న ఈ సమస్యకు పరిష్కారం చూపాలని తేల్చిచెప్పారు. భూమిని బదిలీ చేసుకోలేక, అమ్ముకోలేక అనేక మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వమే సుమోటాగా చుక్కల భూముల సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి రైతు కళ్లల్లో ఆనందం చూడాలని సీఎం అన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి



ఆరిలోవ న్యూస్ లీడర్ : ప్రభుత్వం అందించే పథకాలను సద్వినియోగపరుచుకొని మహిళలు ఉన్నత స్థితికి ఎదగాలని తూర్పు నియోజకవర్గం శాసనసభ్యుడు వెలగపూడి రామకృష్ణబాబు అన్నారు. ఆరిలోవ సెక్టార్ 2 సామాజిక భవనంలో శనివారం జరిగిన జన్మభూమికార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిదిగా పాల్గొని 22 స్వయం సహాయక బృందాలకు కోటి ఆరు లక్షలు రూపాయిలు చెక్‌ను అందచేశారు. మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసి రావు మాట్లడుతూ రుణాలను సహాయక బృందాలు సక్రమంగా చెల్లిస్తే మరింత ఆర్థిక సహాయాన్ని పొందడానికి అవకాశం వుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జి వి ఎం సి అధికారులు , స్థానిక నాయకులు,అథిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు బాబు మోసం



(మొదటిపేజీ తరువాయి)

నేతలతో కలిసి ఫిషింగ్‌హార్బం ఆయన సందర్శించారు. మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నార. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రానికి తీరప్రాంతం అధికంగా వుందని తీరం వెంబడి లక్షలమంది మత్స్యకారులు సముద్రసంపదపైనే ఆదారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. . జగన్మోహనరెడ్డి ముఖ్యమంత్రి కాగానే మత్స్యకారుల సమస్యలపై శాశ్వత పరిష్కారం చేస్తారని హామీఇచ్చారు. ఈకార్యక్రమంలో వైసీపీ దక్షిణ నియోజకవర్గం సమనవయకర్త డాక్టర్ పీవీ రమణమూర్తి, కోలా గురువులు, వైసీపీ మహిళా అధ్యక్షురాలు గరికిన గౌరి, వైసీపీ నేతలు జాన్‌వెస్లీ, ఫక్కి దివాకర్, సనపల రవీంద్రభరత్ తదితరులు పాల్గొన్నారు.

రణరంగంగా కేరళ

(మొదటిపేజీ తరువాయి)

శనివారం మీడియాతో మాట్లాడుతూ శబరిమలలో సమానత్వం కోసమే మహిళలు రోడ్డెక్కారన్నారు. బీజేపీ, ఆరెస్సెస్ నేతలకు శబరిమలపై భక్తి లేదని విమర్శించారు. మహిళలకు సమానహక్కు లుండాలన్న సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నామని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం తీర్పునూ సీపీఐ స్వాగతించిందని పేర్కొన్నారు. బీజేపీ విధానాలను నిరసిస్తూ కూటమి ఏర్పాటుకు కసరత్తులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రాఫెల్ ఒప్పందంలో ప్రధాని మోదీనే బ్రోకర్ అని విమర్శించారు. బీజేపీ వ్యతిరేక శక్తులన్నీ ఏకమవ్వాలని నారాయణ పిలుపునిచ్చారు.

అడ్డగోలు దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

సూచించిన విధంగా ఫీజులు చెల్లించని విద్యార్థులు, తల్లిదండ్రులకు యాజమాన్యం అనేక విధంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. విద్యార్థులకు తరగతి గదుల్లో బోధన,బోధనేతర సిబ్బంది అడగడం, ప్రిన్సిపాల్, డీన్ .. ఇలా వరసపెట్టి ఫీజులు చెల్లించేంతవరకు విసిగించేస్తున్నట్టు తెలియ వచ్చింది. ఇంకా దారిలోకి రానివారి ఇళ్లకు వెళ్లి ఫీజులు కడతారా ? లేదా ? అంటూ అప్పులిచ్చినోలు మాదిరిగా విద్యార్థుల తల్లిదండ్రులను నిలదీసి మరీ వసూళ్లు చేస్తున్నట్టు తెలియవచ్చింది. దీంతో చాలా మంది పేరెంట్స్‌కు ముందుకువెళ్తే గొయ్యి, వెనక్కు వస్తే నుయ్యి అన్నట్టు పరిస్థితి తయారైంది. మరోవైపు టెన్త్ విద్యార్థులు ఇంటర్‌లో ఏ కళాశాలలో చేరాలి, ఏ గ్రూపులో చేరాలన్నది కూడా ఇక స్పష్టత లేదు. టెన్త్ అయ్యాకే ఇంటర్ గురించి ఆలోచించాలని భావించి,దృష్టంతా టెన్త్ పరీక్షలపైనే పెట్టారు. ఇలాంటి సమయంలో వారి ఏకాగ్రతను దెబ్బతీసే విధంగా వారిలో గందరగోళం సృష్టించేలా శ్రీచైతన్య విద్యా సంస్థల యాజమాన్యం వైఖరిని పలువురు తప్పుపడుతున్నారు. టెన్త్ విద్యార్థులకు ఇంటర్నెల్ మార్కులు, ఇతరత్రా విషయాలపై మభ్యపెట్టి టెన్త్ విద్యార్థులు, తమ వద్దే ఇంటర్‌లో చదవాలని ఆదేశించడం తగదని, పేరెంట్స్, విద్యార్థుల స్వేచ్ఛక భంగం వాటిల్లేవిధంగా నిరకుంశ పోకడలతో విద్యా సంస్థలు వ్యవహరించడం చట్టరీత్యా నేరమని పలువురు సూచిస్తున్నారు. శ్రీచైతన్య విద్యా సంస్థల వైఖరిపై అసంతృప్తి చెందుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖాధికారులకు ఫిర్యాదు చేసేందుకు సిద్ధమౌతున్నారు.విద్యా వ్యవస్థను పూర్తి వ్యాపార సంస్థగా మార్చేశారని, విద్యాహక్కు చట్టాన్ని తుంగలోకి తొక్కడమే కాకుండా, తమ అర్ధబలం, అంగబలంతో "విద్య" పేరిట కార్పోరేట్ విద్యా సంస్థలు దోపిడీకి ఇది నిలువెత్తు నిదర్శనమని పలువురు పేర్కొంటున్నారు. విద్యాశాఖాధి కారులు స్పందించి శ్రీచైతన్య విద్యా సంస్థల నిర్వాకంపై ఆరా తీసి, విద్యా ర్థుల తల్లిదండ్రులకు తగు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

దేవాలయాలకు ప్రతిరూపాలు విద్యాలయాలే

గాజువాక, న్యూస్‌లీడర్ :విద్యాలయాలు దేవాలయాలకు ప్రతిరూపాలని వాటి పవిత్రతను నిలపాలని స్ధానిక శాసన సభ్యులు పల్లా శ్రీనివాస రావు తెలిపారు. గాజువాక చైతన్య మహిళా జూనియర్ కళాశాలలో యాజమాన్యం ముద్రించిన 2019 సంవత్సర నూతన క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పల్లా చేతుల మీదుగా ఆవిస్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో గాజువాకలో విద్యాలయాలు తక్కువగా ఉండేవని తెలిపారు. ప్రస్తుతం విశాఖను పోటీపడుతూ గాజువాకలో విద్యాలయాలతో పాటుగా కళాశాలలు వచ్చాయని తెలిపారు. ప్రధానంగా చైతన్య మహిళా జూనియర్ కళాశాల ప్రత్యేకమైన స్దానం సాంపాదించుకుందని ఆయన తెలిపారు. విద్యార్ధినిలకు చక్కని విద్యను అందిస్తున్న చైతన్య కళాశాల యాజమాణ్యాన్ని అభినందించక తప్పదని ఆయన తెలిపారు. గాజువాకలో చక్కని విద్యాలయంగా చైతన్య మహిళా జూనియర్ కళాశాల నిలిచిందని తెలిపారు. తక్కువ ఫీజులతో సామాన్య మద్య తరగతి విద్యార్దులు చక్కని విద్యను అందిం చేందుకు వేదికగా చైతన్య మహిళా జూనియర్ కళాశాల నిలిచిందని తెలిపారు. గత 24 సంవత్సరాలుగా చైతన్య కలాశాల ఉన్నత స్దానాన్ని కైవసం చేసుకుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు కె శకుంతల, ఉపాధ్యక్షులు మంత్రి శంకర్‌నారాయణ, ప్రిన్సిపాల్ బి రాధ, ఉద్యాపకేతరులు, కళాశాల సిబ్బంది, విద్యార్దులు, పాల్గోన్నారు.

స్పోర్ట్స్ డ్రెస్‌లు పంపిణీ



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: ఎంవీపీ కాలనీ సెక్టర్-12 క్రిదమైదనంలో పెదవల్తెర్ క్రీడాకారులతో కూడిన పి.పి.టి (పెదవల్తెర్ పోలమాంబ తల్లి) కబడ్డీ అసోసియేషన్ క్రీడాకారులకు నగర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు బైరెడ్డి పోతన్న రెడ్డి అద్వర్యంలో చిల్ల గోపి సహాయ సహకారముతో స్పోర్ట్స్ డ్రెస్ అందజేసారు, పోతన్న రెడ్డి మాట్లాడుతూ చదువు తో పాటు పిల్లలకి క్రీడల్లో కూడా వుండాలని, క్రీడల వల్ల పిల్లలకి మానసికంగా బలంగా వుంటారు అని తను కూడా సాటి కబడ్డీ క్రిదకరుదని గుర్తుచేసారు, ఈ కార్యక్రమంలో పూర్వ క్రీడాకారులు చిన్నిపిల్లి ఆనంద్, తారక్ రామ్ రెడ్డి, మంగ,శివ, రాముడు తదితరులు పాల్గొన్నారు...

ముగిసిన మార్గశిర మాసోత్సవాలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్: శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారిదేవస్థానంలో గత నెల రోజులు పాటు నిర్వహించిన మార్గశిర మాసోత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ముగిసింది. చివరి రోజున యథావిధిగా శ్రీ చక్రన వర్ణార్చన, లక్ష్మీహోమం, సామూహిక అష్టోత్తర పూజలు నిర్వహించారు. మార్గశిరమాసోత్సవాలు సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన "అష్టలక్ష్మీ" అలంకారంలో భాగంగా శ్రీకనకమహాలక్ష్మీ అలంకారంతో దర్శనమిచ్చారు. మధ్యాహ్నం 2000 మందికి అన్న ప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు శ్రీ ఎస్‌వీఎల్ఎస్ ప్రసాద్ భక్తిరంజని భక్తులతో సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు.



మార్గశిరమాసోత్సవాలు ముగింపు సందర్భంగా సహస్రదీపాలంకరణ నిర్వహించారు. ఈ దీపాలంకరణ భక్తులను మంత్రముగ్దులను చేసింది. స్థానికులైన ఎస్. గోవిందరాజుల కళానైపుణ్యంతో దీపాలంకరణ చేశారు.కార్యక్రమంలో ఈవో యస్‌జె. మాధవి దంపతులు, ఆలయ ఉపకా ర్యనిర్వాహక ఇంజనీర్ సీహెచ్‌వి రమణ, సహాయ కార్యనిర్వ హణాధికారి వి.రాంబాబు, పి.రామారావు, ఎస్. సూర్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 8,9తేదీల్లో తలపెట్టనున్న జాతీయ సమ్మెకు మద్దతు ఇవ్వాలని శనివారం సీఐటీయూ పార్టీ కార్యాలయంలో ఎం.జగ్గునాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పాల్గొన్న సీఐటీయూ నేత నర్సింగరావు ప్రజలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు సీఐటీయూ నేతలు పాల్గొన్నార్ను.

- న్యూస్‌లీడర్, విశాఖపట్నం.



ఘనశ్యామల రచనలు యువతకు ఆదర్శం : షణ్ముఖ శర్మ



సమావేశంలో పాల్గొన్న వక్తలు

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : దివంగత రచయిత కొత్తపల్లి ఘన శ్యామల రచనలు బావితరాలకు ఆదర్శమని బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముఖ శర్మ తెలిపారు. శనివారం పౌరగ్రంథాలయంలో సంస్కారభారతి విశాఖశాఖ ఆధ్వర్యంలో ఘనశ్యామల స్మారకోపన్యాసం కార్యక్రమం నిర్వహించారు. సంస్కారభారతి విశాఖశాఖ అధ్యక్షుడు కందర్ప విశ్వనాథ్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ భారతీయ దేవాలయ వ్యవస్థ పై స్మారకోపన్యాస కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఘనశ్యామల రచించిన ధ్వంసమయిన దేవాలయాలు, బాలభారతం, జీవించే దేవాలయం వంటి రచనలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ సంఘ్‌చాలక్ మోపిదేవి విజయగోపాల్, ఘనశ్యామల తనయుడు అప్పాజీ, సుబ్రహ్మణ్యం అధిక సంఖ్యలో సాహిత్యకారులు పాల్గొన్నారు.

ఘనంగా మార్గశిర పూజలు

కనకమహాలక్ష్మి ఆలయానికి పోటెత్తిన భక్త జనం



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : మార్గశిర మాసోత్సవాలను పురస్కరించుకొని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారిని దర్శించుకో వడానికి భక్తులు పోటెత్తారు. మార్గశిర శుక్రవారం సందర్భంగా అమ్మవారికి క్షీరాభిషేకంతోపాటు చక్రనవర్నార్చన, లక్ష్మీహెూమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ధనలక్ష్మి అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఎస్.వి.ఎల్.ఎస్ ప్రసాద్‌చే ఏర్పాటుచేసిన భక్తిరంజని భక్తులను పరవశింపచేసింది. కనకమహాలక్ష్మి వారి మాలధారణచేసి భక్తులు శుక్రవారం ఇరుముడులు సమర్పించి మాలవిసర్జన చేసారు. మార్గశిర మాసోత్సవాల ముగింపు సందర్భంగా అమ్మవారి సన్నిధిలో సహస్రదీపాలంకణ సేవ ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఆలయ సిబ్బంది ఉచిత అన్నప్రసాద వితరణ చేసినట్టు ఆలయ ఈవో ఎస్‌జెమాధవి అన్నారు. మార్గశిర మాసోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

సార్వత్రిక సమ్మె గోడ పత్రిక ఆవిష్కరణ



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

మల్కాపురం,న్యూస్‌లీడర్ జీవీఎంసీ 49వ వార్డు గ్రామమండలిలో గోడ పత్రికను ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి సత్యాంజనేయ ఆవిష్కరించారు ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 8,9 తేదీలలో జ రిగే దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయండి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్ర మంలో మల్కాపురం జోన్ సీపీఐ కన్వీనర్ జి రాంబాబు సీపీఐ నాయకులు పాల్గొన్నారు

ఘనంగా ప్రారంభమైన వివేకానందుని జయంతోత్సవాలు



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సంస్థ సభ్యులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : హిందుమత ప్రవక్త స్వామి వివేకానందుని 156 జయంతోత్స వాలు స్థానిక శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 5 నుంచి 13 వరకు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు ఎస్ అప్పారావు తెలిపారు. ఈనేపథ్యంలో ప్రారంభోత్సవ కార్యక్రమంలో లలితా భక్తమండలిచే పారాయణ, 6న వివేకానంద ర్యాలీ, విష్ణు సహస్రనామ పారాయణ, 7న సాయంత్రం లలితాసహస్ర నామపా రాయణ, 8న ఆర్కెస్ట్రా, డ్రాయింగ్ పోటీ విజేతలకు బహుమతి ప్రదానం, 9న ముగ్గులపోటీ విజేతలకు బహుమతుల పంపిణీ, 10న 22వవార్డు పేయిందొర పేటలో సేవాకార్యక్రమాలు, 11న అన్నదానం, 12న యువజనోత్సవాల్లో సేవా కార్యక్ర మాలు, కూచిపూడి నృత్య ప్రదర్శన, 13న ముగింపు ఉత్సవాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమా లకు అంద రూ ఆహ్వానితులే అన్నారు. పై కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగడానికి దాతలు సహాయ సహకారాలు అందించాలని కోరారు. మరిన్ని వివరాలకు 8297568913, 94928 66149 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

ప్రభుత్వ పోర్టులు ఇంకా అభివృద్ధి చెందాలి

బీఎంఎస్ త్రైమాసిక వార్షికోత్సవ మహోత్సవాలలో చైర్మన్ కృష్ణబాబు



సమావేశంలో మాట్లాడుతున్న కృష్ణబాబు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్: దేశవ్యాప్తంగా వున్న ప్రభుత్వ పోర్టులన్నీ ప్రైవేటు రంగ పోర్టులతో పోటీపడి పని చేయాలని విశాఖ పోర్టుట్రస్టు చైర్మన్ కృష్ణబాబు తెలిపారు. నగరంలోని పోర్టు సీతారామ కల్యాణమండపంలో తొమ్మిదవ భారతీయ పోర్టు అండ్ డాక్‌యార్డు మజ్దూర్ మహాసంఘ్ త్రైమాత్సిక వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మొదట నాలుగు స్థానాల్లో వున్న పోర్టుల్లో రెండు ప్రభుత్వ పరమైనవైతే మరో రెండు ప్రైవేటు పరమేన వన్నారు. ఈవిధానంలో మార్పురావాలని తెలిపారు. ప్రభుత్వ రంగ పోర్టుల్లో పనిచేసే ఉద్యోగులంతా అధకశ్రమ చేసి వారి నైపుణ్యన్ని అం దిస్తున్నారని, దానిని మరింతపెంచి ప్రైవేటురంగంతో పోటీపడాల్సిన అవసరం ఎంతైనా వుందన్నారు. దేశవ్యాప్తంగా వున్న పోర్టుల నుంచి సమావేశానికి హాజరైన ఉద్యోగులను విశాఖ అందాలు వీక్షించి తిరిగి వెళ్ళాల్సిందిగా విన్నవించారు. ఈకార్యక్రమంలో షిప్ యార్డు సిఎండీ శరత్‌బాబు, బారతీయ మాజీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు సురేంద్ర, బీజేపీ సీనియర్ నేత పీవీ చలపతిరావు, ఎమ్మెల్సీ మాధవ్ అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

సెమీస్‌కు చేరిన విస్జా, ఆంధ్రజ్యోతి. వీడియో జర్నలిస్టులు

పోటీలను ప్రారంభించిన ఎస్‌ఏ రెహ్మాన్

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ , వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం, సిఎంఆర్, విస్జా ఆధ్వర్యంలో జరుగుతున్న జర్నలిస్టుల క్రికెట్ పోటీలు సెమీ ఫైనాల్స్ స్థాయికి చేరాయి. శనివారం పోర్టు, రైల్వే గ్రౌండ్స్‌లో జరిగిన క్వార్టర్స్ ఫైనల్స్ మ్యాచ్‌లలో విజయం సాధించి నాలుగు జట్లు సెమీఫైనల్స్‌కు చేరుకున్నాయి. విస్జా, వీజేఎఫ్ ఎ, ఆంధ్రజ్యోతి, వీడియో జర్నలిస్టుల జట్లు సెమీ ఫైనల్స్‌లో తలపడనున్నాయి. శనివారం నాటి మ్యాచ్‌లకు మాజీ ఎమ్మెల్యే ఎస్‌ఏ రెహ్మాన్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం చేపడు తున్న సంక్షేమ కార్యక్ర మాలను అభినందించారు. కార్యక్రమంలో ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు గం ట్ల శ్రీనుబాబు, ఎస్ దుర్గారావు, నాగరాజు పట్నాయిక్, కార్యవ ర్గ సభ్యులు ఈశ్వరరావు, గిరిబాబు, స్పోర్ట్స్ జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్ష కార్యద ర్శు లు ఉమాశంకర్‌బాబు, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.





రెహమాన్‌ను సత్కరిస్తున్న గంట్ల శ్రీనుబాబు

మున్సిపల్ కార్మికులకు 35శాతం ఐఆర్ చెల్లించాలి

- ఐదేళ్లు గడిచినా పట్టించుకోని ప్రభుత్వం
- కార్మిక సమస్యలపై చిత్తశుద్ధి వుంటే వెంటనే ప్రకటించాలి
- వైసీపీ అధికారంలోకి రాగానే అమలు చేసి తీరుతాం
- వైసీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్రప్రధాన కార్యదర్శి వామనరావు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్: మున్సిపల్ కార్మికుల జీవితాలతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుకుంటోందని, ప్రభుత్వ పరంగా అందాల్సిన బెనిఫిట్స్ విషయంలో తాత్సారం చేస్తూ తీవ్ర నష్టానికి గురిచేస్తోందని వైఎస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి వామనరావు పేర్కొన్నారు. నగరంలోని తమ యూనియన్ కార్యాలయంలో శనివారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీగా వైఎస్ఆర్‌సీపీ కార్మిక సంఘం కార్మికుల పక్షాన అనేక పోరాటాలు సాగిస్తోందన్నారు. ముఖ్యంగా కార్మికులకు అందాల్సిన ఐఆర్, పీఆర్‌సీ విషయంలో ప్రభుత్వం దోబూచులాడుతోందన్నారు. 11 పీఆర్‌సీ వేసిన ప్రభుత్వం అమలులో కాలయాపన చేస్తోందన్నారు. ఇంటరీయల్ రిలీఫ్ విషయంలో బాధ్యత గల అధికారపార్టీ నిర్లక్ష్యధోరణితో వ్యవహరిస్తోందన్నారు. 2013 జూలై ఒకటవ తేదీన టెన్త్ పీఆర్‌సీ నోషనల్ బెనిఫిట్ ఇచ్చారని, అయితే నోషనల్ బెనిఫిట్స్,ఫండ్‌మెంటెల్ డేటా ఆలస్యం కావడంతో 2014 జనవరి ఒకటవతేదీ నుంచి ఐఆర్ ప్రకటించారని తెలిపారు. 27 శాతం ఐఆర్ కార్మికులకు అందచేస్తున్నట్టు తెలిపారు. అయితే పద్దతి ప్రకారం ప్రతీ ఐదేళ్లకు ఒక సారి ఐఆర్ పెంచాల్సి వుందని, ఈమేరకు ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీనాటికి ఐఆర్ పెంచాల్సి వుందన్నారు. అయితే గత ఐదేళ్లుగా పెరిగిన ధరలు, కార్మికు కుటుంబాల ఆర్థిక పరిస్తితిని దృష్టిలో పెట్టుకొని ఇప్పటి కాలానికి అనుగుణంగా 27శాతం నుండి 35 శాతానికి ఐఆర్ పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీఆర్‌సీని అమలు చేయడం లేదు కాబట్టి ఖచ్చితంగా ఐఆర్ 35 శాతం చెల్లించాల్సిందేనని స్పష్టం చేశారు.నోషనల్ బెనిఫిట్స్ 2013 జూలై ఒకటవ తేదీనుండి 2014 జూన్ ఒకటవ తేదీ వరకు ఒక సంవత్సరం మాత్రమే అందచేశారని, 2014 జూన్ 2 వ తేదీ నుండి 2015 మార్చి 31 వ తేదీ వరకు పీఎఫ్‌గా సర్దుబాటు చేశారన్నా రు. 2017 ఏప్రిల్ ఒకటవ తేదీ న కేష్ అందచేశారని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని కార్మికులకు న్యాయం జరిగే విధంగా వైఎస్ఆర్‌సీపీ ట్రేడ్ యూనియన్ రాష్ట్రవ్యాప్తంగా పోరాటం సాగిస్తోందన్నారు. ఇందులోభాగంగా ఐఆర్‌ను రాష్ట్ర వ్యాప్తంగా 35 శాతం పెంచాలని తాము డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికిచిత్తశుద్ధి వుంటే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.గతం దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మున్సిపల్ కార్మికుల సమస్యలు అనేకం పరిష్కారం అయ్యాయన్నారు.ఆయన హయాంలో అందించిన అనే ఫలాలు నేటికీ కార్మిక లోకానికి అందుతున్నాయన్నారు. అయితే రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకివచ్చాక మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని వామనరావు ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ త్వరలోనే రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని, ఖచ్చితంగా మున్సిపల్ కార్మికుల సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే కార్మికులకు ఐఆర్ 35 శాతం పెంచడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని, ఈమేరకు ఇటీవల జరిగిన వైసీపీ రాష్ట్ర ట్రేడ యూనియన్ సమావేశంలో తీర్మానం కూడా చేయడం జరిగిందని వామనరావు వివరించారు. ప్రభుత్వం దిగిరాకుంటే అవసరమైన పోరాటం తప్పదనిఆయన హెచ్చరించారు.

దేశవ్యాప్త సమ్మెకు కార్మికులంతా కలిసి రావాలి



మాట్లాడుతున్న కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; సమస్యల పరిష్కారానికి కార్మిక సంఘలన్నీ కలిసి చేపడుతున్న ఈ నెల 8,9 దేశవ్యాప్త సమ్మెలో పరిశ్రమల్లో పనిచేసే కార్మిక సోదరులంతా పాల్గొని జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి భోగవిల్లి నాగభూషణం పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా శనివారం ఉదయం స్థానిక విశాఖ హెచ్‌పీసీఎల్ రిఫైనరీ గేటు వద్ద కార్మికులతో కలిసి ఏర్పాటైనా నిరసన సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఐఎన్‌టీయూసీ నాయకులు నాగభూషణం హాజరయ్యారు. ఈ మేరకు ముందుగా ఆయన కార్మికులను ఉద్దేశించి ప్రసంగిస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేసేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ నైపథ్యంలో సాయంత్రం నాల్గు గంటలకు డాక్‌యార్డు పరిధి పైపులైన్ కూడలి నుంచి బయలుదేరనున్న కార్మికుల బైక్ ర్యాలీలో పాల్గొవాలని పిలుపునిచ్చారు. అలాగే బైక్ ర్యాలీ శ్రీహరిపురం మీదుగా జింక్ కూడలి వరకూ చేరుతోందని, అక్కడ నిర్వహించనున్న బహిరంగ సమవేశంలో కార్మికులందరూ పాల్గొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు వై నరిసింగ్, ఎస్ తాతాబాబు హెచ్‌పీసీఎల్ కార్మికులు పాల్గొన్నారు.

జనవాసాల నుంచి డంపింగ్ యార్డ్‌ను తరలించాలి

జనసేన నేత చింతలపూడి డిమాండ్



ధర్నానుద్దేశించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే చింతలపూడి


గాజువాక, న్యూస్‌లీడర్ జనవాసాల నుంచి చెత్త డంపింగ్‌యార్డ్‌ను తక్షణమే తరలించాలని జనసేనపార్టీ డిమాండ్ చేసింది. శనివారం ప్రజా సమస్యలపై జనసేన పోరాట యాత్ర కార్యక్రమంలో భాగంగా జివిఎంసి 52వ వార్డు శ్రీకువానిపాలెం డంపింగ్ యార్డ్ బాధితులు నిర్వహిస్తున్న ధర్నాలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకుడు చింతలపూడి వెంకట్రామయ్య మాట్లాడుతూ జివిఎంసి అధికారులు ప్రజల ఆరోగ్యంతో ఆటలాడటం అపకుంటే జనసేన పార్టీ ఉద్యమిస్తుందన్నారు. డంపింగ్ యార్డ్‌ను తరలించాలంటూ 52,21వ వార్డుల ప్రజలు చేస్తున్న ధర్నాకు తమ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ పోరాటంలో జనసైనికులు ప్రజల పక్షాన నడుస్తురన్నారు. తక్షణమే పాలకులు, ప్రభుత్వాధికారులు స్పందించి డంపింగ్ యార్డ్‌ను జనవాసాలకు దూరంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీలకర్ర రమణ, బొంతు కనకరాజు, పిల్లి మహాలక్ష్మి, అండిబోయిన రామునాయడు, జనసేన నాయకులు పెద్దాడ వెంకట్, గంటా దొరబాబు, శీకు అనిల్‌కుమార్, ఎస్‌కె నజీర్ తదితరులు పాల్గొన్నారు.

7నుంచి సురభి నాటకోత్సవాలు



విశాఖపట్నం,న్యూస్‌లీడర్ : 135 సంవత్సరాల చరిత్రకలిగిన సురభి నాటకాలను రంగ సాయి సంస్థ గతంలో పలుమార్లు సురభి నాటకోత్సవాల పేరుతో ఉత్సవాలు నిర్వహించడం జరిగిందని రంగసాయి నాటక వ్యవస్థాపక అధ్యక్షులు బాదంగీర్ సాయి విజేఎఫ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2006నవంబర్ 1నుండి డిసెంబర్ వరకు నెలరోజులు నిర్వహించడం నాటకరంగ చరిత్రలో ఒక రికార్డుగా చెప్పారు. అలాగే 2007,2008, 2009, 2016లో కూడా ఉత్సవాలు నిర్వహించినట్టు వెల్లడించారు. దీనిలోభాగంగా ఈనెల 7వతేదీనుంచి 10వతేదీవరకు శ్రీనివాస పద్మావతి కళ్యాణం(కలియుగ వైకుంఠం), జై పాతాళభైరవి, మాయాబజార్, శ్రీకృష్ణలీలలు నాటకాలను స్థానిక కళాభారతి ఆడిటోరియంలో ప్రతిరోజు సాయంత్రం 6నుంచి ప్రదర్శిస్తామన్నారు. ఈ నాటకోత్సవాల్లో 50 మంది కళాకారులు పాల్గొంటున్నట్టు వివరించారు. ఈ నాటకాలకు డోనర్‌పాసులుగా రూ 300, 200, 100లు(బాల్కని). 4రోజులకు సీజన్ పాస్ రూ 1000/-లుగా నిర్ణయించామన్నారు. ఈపాసులు కళాభారతి, హెూటల్ దసపల్లా ఇన్‌గేట్ ప్రక్కన సాయిబాదంగీర్‌నందు లభిస్తాయన్నారు. మరిన్ని వివరాలకు 9440 458 458 నెంబర్‌ను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో సముద్రం వెంకటేష్, నాగనబోయిన నాగేశ్వరరావు, ఆర్టిస్ట్ అడ్డావినోద్, బిసిసి చినబాబు తదితరులు పాల్గొన్నారు.

జన్మభూమిలో అవగాహన కార్యక్రమాలు



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : రాష్ట్రప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన జన్మ భూమి కార్యక్రమంలో భాగంగా స్థానిక డాక్టర్ ఎల్‌బి కళాశాల ఎన్ఎస్-ఎస్ విద్యార్థులు ప్రభుత్వ పథకాలపై అవగాహన కార్యక్రమం చేప ట్టారు. ఈ కార్యక్రమంలో భాగం అన్నక్యాంటీన్లు, చంద్రన్న బీమా, ఎస్సీ ఎస్టీలకు అందించే వంద యూనిట్ల ఉచిత కరెంట్, ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు గురించి రేసపువానిపాలెం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ పీఓ గౌసిబాబు సారథ్యం వహించారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన



వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

శ్రీహరిపురం, న్యూస్‌లీడర్ ; జీవీఎంసీ 46వ వార్డు శ్రీహరిపురం పరిధి గుల్లలపాలెం సామాజిక భవనంలో శనివారం ఉదయం వార్డు జనసేనా పార్టీ అధ్యక్షురాలు అంగ దుర్గాప్రశాంతి ఆధ్వర్యంలో జనసేన తరుపున పేదలకు ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. శిబిరానికి ముఖ్యఅతిథిగా హజరైన జనసేనా పార్టీ పశ్చిమ జోన్ నాయకులు, పీవీఎస్ చారిటబుల్ ట్రస్టు అధినేత పీవీ సురేష్ పాల్గొని వైద్యశిబిరంలో వైద్యసేవాలను ప్రారంభించారు. ఈ మేరకు సురేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలు, సామాజిక మధ్య తరగతి ప్రజలు ఇలాంటి వైద్యశిబిరాలను సద్వినియెగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వైద్యశిబరాన్ని ఏర్పాటు చేయడానికి ముందుకొచ్చిన వార్డుధ్యక్షురాలు అంగ దుర్గాప్రశాంతిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జనసేనా పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానికవాసులు పాల్గొన్నారు.

సంచలన వార్తాపత్రిక
లీడర్
ఎడిటోరియల్

పంచాంగం
శ్రీ విళంబి నామ సంవత్సరం,
దక్షిణాయనం,
హేమంత ఋతువు
పుష్య మాసం
శుక్ల పక్షం

అమావాస్య ఉ. 6-58 వరకు
పూర్వాషాడ సా.5-44 వరకు
వర్జ్యం రా.2-41 నుండి 4-30 వరకు
దు.ము: సా. 4-02 నుండి 5-02 వరకు
రా.కా: సా.4-07 నుండి 5-47 వరకు

విశాఖపట్నం

ఆదివారం 6-1-2019

చప్పగా పవన్ స్పందన

పవన్ కల్యాణ్‌ని తమతో మరోసారి కలుపుకోవాలని చంద్రబాబు విసిరిన గేలానికి దొరక్కుండా పవన్ తెలివిగా తప్పించుకున్నారు. చంద్రబాబు పేరెత్తకుండానే ఆయనకు గడ్డిపెట్టాడు. బాబు అను'కుల' పత్రి కల దుష్ట రాతలకు చరమగీతం పాడారు. అయితే పవన్ చేసిన ఈ చర్యపై జనసేన వర్గాలు మాత్రం అంత సంతృప్తిగా లేవు. దీనికి వేరే కారణం ఉంది. టీడీపీ దుష్ప్రచారంపై పవన్ చాలా సున్నితంగా స్పం దించాడనేది జనసేన వర్గాల ఆరోపణ. ఈ డోస్ సరిపోదని సాక్షాత్తూ జనసేన పార్టీ నేతలు, కార్యకర్తలు అభిప్రాయ పడుతున్నారు. చంద్ర బాబు పేరు ప్రస్తావిస్తూనే ఆయన్న ఉతికి ఆరేస్తాడని ఎదురుచూసిన జనసేన టీమ్, పవన్ వ్యాఖ్యలపై ఏమంత సంతృప్తి కనబరచలేదు. ట్విట్టర్‌లో స్పందించడంతో పాటు, పవన్ నేరుగా విడుదల చేసిన వీడియో కూడా ఏమంత ఘాటుగా లేదు. 2014 ఎన్నికల్లో తనని చంద్రబాబు ఎలా వాడుకుందీ, అవసరం తీరాక కరివేపాకులా ఎలా పక్కన పడేసిందీ, రాష్ట్రంలో పాలన ఎలా గాడితప్పిందీ అన్నీ ఏకరువు పెడితేనే చంద్రబాబుకి పవన్ గట్టిగా బుద్ధి చెప్పినట్టు లెక్క. ఆమధ్య తన పర్యటనల్లో చంద్రబాబునీ, లోకేష్ నీ వీర ఉతుకుడు ఉతికిన పవన్ మెల్లగా తన డోస్ తగ్గించేశారు. అలా తగ్గించబట్టే ఇప్పుడు చంద్రబాబుకి ఓ అవకాశం దొరికింది. అందుకే పవన్ తనతో కలసి రావాలని, బీజేపీకి వ్యతిరేకంగా కలసి పనిచేద్దామని బేరంపెట్టారు బాబు. ఇప్పుడు కూడా పవన్ సుతిమెత్తగా మాట్లాడితే కుదరదని జనసైనికుల అభిప్రాయం. అసలు తన ప్రమేయం లేకుండా తనతో కలసి పనిచేయాలని బాబు ఎలా ఊహించారని పవన్ గట్టిగా ప్రశ్నించాలి. పదే పదే ఇలాం టి కుటిల ప్రయత్నాలు చేస్తే చూస్తూ ఊరుకోబోమని, వచ్చే ఎన్నికల్లో బాబుకు జనసేన బుద్ధి చెబుతుందని గట్టిగా వార్నింగ్ ఇవ్వాలని వారి అభిమతం. అలాంటిదేమీ లేకుండా వామపక్షాలు తప్ప అధికార పక్షం, ప్రతిపక్షంతో పొత్తు పెట్టుకోబోమని, 175 స్థానాల్లో ఒంటరిగానే బరిలో దిగుతామని మాత్రమే పవన్ స్పష్టం చేశారు. పవన్ ఇలా సున్నితంగా రియాక్ట్ అయితే దీన్ని కూడా అలుసుగా తీసుకుని టీడీపీ నేతలు రెచ్చిపోతారు. ఎన్నికల్లో ఒంటరిగా పోటీ చేస్తానన్న పవన్, ఎన్నికల తర్వాత అయినా మనసు మార్చుకుంటాడని, రాష్ట్రానికి అన్యాయం చేసిన బీజేపీకి వ్యతిరేకంగా తమతో జట్టుకడతాడని కూడా టీడీపీ ప్రచారం చేసుకునే అవకాశం ఉంది. ఇలాంటి అవకాశం చంద్రబాబుకి లేకుండా చేయాలంటే పవన్ ఆవేశం తెచ్చుకోవాలి. ఘాటుగా రియాక్ట్ అవ్వాలి. జనసైనికులు కోరుకుంటోంది ఇదే. జగన్‌కి అవగాహన లేకే అలా మాట్లాడాడు.. ముద్రగడ సంచలన వ్యాఖ్యలు వివాదాలు.. వైఫల్యాలు.. వివాహాలు..!

శరణఘోషతో దద్దరిల్లిన కేరళ

న్యాయం మారుతూ ఉంటుంది. అది కాలాల బట్టి, ప్రాంతాల బట్టి, యుగాల బట్టి పరిణామ క్రమం చెందుతూ ఉంటుంది. కానీ ధర్మం అలా కాదు, అది స్థిరంగా ఉంటుంది. దానికి తర భేదాలు ఉండవు, ప్రాంతాలు, కాలాలు అంతకంటే ఉండవు, అది శాశ్వతంగా ఉంటుంది, ఒకటే చెబుతుంది. అందుకే న్యాయానికి, ధర్మానికి ఎపుడూ ఘర్షణ ఉంటుంది. రెండింటినీ సమన్వయం చేయడం కష్టం. ఓ విధంగా అసాధ్యం. అందుకే ధర్మాన్ని దాని పని చేయనివ్వాలి. అందులో జోక్యం కూడదు. కేరళలోని శబరిమల ఇపుడు రగులుతోంది. ఎంతలా అంటే అగ్గి పుల్ల గీయకపోయినా అక్కడ మంటలు రాజుకుంటున్నాయి. నిన్నటి వరకూ శరణం అయ్యప్పా అని ఘోషించిన కొండల్లో ఇపుడు రణమే శరణ్యం ఐంది. దీనికంతటికీ అచార ధర్మాన్ని ధిక్కరించడం, న్యాయాదేశం అనుకూలంగా ఉందని తెగించి ముందుకు పోవడం. అందుకే ఇది ధర్మానికి న్యాయనికి ఏర్పడిన ఘర్షణగా చెప్పాలి. ధర్మం ఏం చెబు తుందో అక్కరలేని వారు దానితో సంఘర్షిస్తున్నారు. న్యాయమే గెలవా లని పట్టు పడుతున్నారు. ఈ రెండిటికీ తగవు రాజుకున్న వేళ పవిత్రమైన కొండల్లో ఆవేశకావేశాలు పెచ్చురిల్లుతున్నాయి. దాదాపు నెలన్నర రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక తీర్పును వెలువరించింది. శబరిమలలో ఎవరైన ప్రవేశించవచ్చు అని ఆ తీర్పు సారాంశం. దానిని పట్టుకుని నాటి నుంచి నేటి వరకూ అక్కడ సాగుతున్న పోరాటంలో రెండు రోజుల క్రితం ఓ కీలకమైన మలుపుగా పరిణామం ఒకటి చోటు చేసుకుంది. యాభై ఏళ్ల వయసు లోపు వయసు కలిగిన మహిళలు శబరిమలలో ప్రవేశించవచ్చునన్న కోర్టు తీర్పు మేరకు బిందు అమ్మినికి 42 ఏళ్లు. కనకదుర్గకు 41 ఏళ్లు వయసు ఉన్న ఇద్దరు మహిళలు శబరిమలలో అయ్యప్ప దర్శనం చేసుకున్నారు. వీరు యూనిఫారంలో ఉన్న పోలీసులు, మఫ్టీలో ఉన్న పోలీసులు సాయంతో వెళ్ళారు. ఈ నెల 2న తెల్లవారుజామున మూడుగంటలకు ఈ దర్శనం జరిగింది. దాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ ధ్రువీకరించారు కూడా. అంతే ఆ వార్త దావానలంలా వ్యాపించింది. మొత్తం కేరళ అగ్ని గుండమైపోయింది. హిందూమత సంస్థలు , అయ్యప్ప భక్తులు అంతా కలసి నిర్వహించిన బంద్ ఉద్రిక్తలకు దారితీసింది అరవైకి పైగా బస్సులు ధ్వంసం అయ్యాయి. బిందు, కనకదుర్గ డిసెంబర్ 24వ తేదీనే అయ్యప్ప ఆలయంలోకి ప్రవేశించేందుకు ప్రయత్నించారు. ఆరెస్సెస్ కార్యకర్తల ఆందోళన వల్ల అది వారికి సాధ్యం కాలేదు. దాంతో వారు అజ్ఞాతంలోకి వెళ్లారు. ఈ వారం రోజులు వారు కనీసం తమ కుటుంబ సభ్యులతో కూడా ఎలాంటి కాంటాక్టు పెట్టుకోలేదు. వారిలో కనకదుర్గ కుటుంబమైతే ఆమె తప్పిపోయిందంటూ పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయ్యప్ప ఆలయ సందర్శనానికని వెళ్లి అద ృశ్యమైందని విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మరీ చెప్పారు. వారు ఈ వారం రోజులపాటు పోలీసుల రక్షణలోనే ఉన్నట్లు తెలుస్తోంది. లింగ వివక్షను రూపుమాపాలంటూ కేరళలో 620 కిలోమీటర్ల పొడవున మహిళల మానవహారం ప్రదర్శన జరిపిన మరునాడే, అంటే ఈ నెల 1న ఎర్నాకులం నుంచి బయల్దేరి అయ్యప్ప ప్రవేశ ద్వారమైన పంపాకు చేరుకున్నారు. వారు అక్కడి నుంచి పోలీసు ఎస్కార్ట్ సహాయంతో రాత్రి 2.30 గంటలకు కొండలపైకి బయల్దేరి వెళ్లారు. 2న తెల్లవారు జామున 3.30 గంటలకు ఆలయంలోకి ప్రవేశించారు. 3.45 గంటలకు గర్భగుడిలోకి ప్రవేశించి ప్రార్థనలు జరిపారు. ఇక శబరిమలలో నమ్మకం, ధర్మం ఓ వైపు ఉంటే న్యాయం పేరు మీద రాజకీయం చెస్తున్న వారు ఉన్నారు. అక్కడ ఉన్నది దేముడిని నమ్మని వామపక్ష ప్రభుత్వం. కానీ ఆ ప్రభుత్వానికి దేముడి వ్యవహారాలు చూడాల్సిన పరిస్థితి వచ్చింది. సుప్రీం తీర్పుని అమలు చేస్తామని అంటున్న అక్కడి ప్రభుత్వం రాజధర్మాన్ని మరచిపోతోందన్న విమర్శలు ఉన్నాయి. నిజానికి అందరూ ఒక్కటే అన్నది రాజధర్మం. వివక్ష లేకుండా చూడాల్సిన కర్తవ్యం ఏలిన వారికి ఉంటుంది, కానీ పాలకులు మాత్రం తాము నమ్మినదే అందరూ నమ్మాలని అంటున్నారు. నిజానికి రెండు భిన్న వాదనలు ఉన్నపుడు పెద్దగా ప్రభుత్వం బాధ్యతతో చర్చలు జరపాలి. ప్రభుత్వం ఆ విధంగా వ్యవరించకుండ రచ్చకు మరింతగా ఆస్కారం కల్పిస్తూ తామే మద్దతుగా నిలిచి శబరిమల ఆలయంలోకి ఇద్దరు ఆడవారిని పంపడం ఇపుడు మొత్తం పరిస్థితి అదుపు తప్పేట్లుగా చేస్తోంది. సుప్రీంకోర్టు తీర్పును కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది కాబట్టి తమ పని తాము చేస్తున్నామని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్తున్నారు. అయితే హిందూ వ్యతిరేక వామపక్ష ప్రభుత్వం కావాలనే మహిళలను రెచ్చగొట్టి ఆలయంలోకి వెళ్లేలా ఉసిగొల్పుతోందని బీజేపీ విమర్శిస్తోంది. అయ్యప్ప ఆలయంలోకి మహిళలు వెళ్లకూడదంటూ దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తునే ఉద్యమాలు జరుగుతున్నాయి.

కేరళలో ఈ సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. అయి నా కేరళ ప్రభుత్వం మాత్రం ఇవేవీ పట్టించుకోవడం లేదు. అందుకే ఇద్దరు మహిళలు ప్రవేశించరని తెలియగానే కేరళ భగ్గుమంది. హిందూవాదులంతా రోడ్లపైకి వచ్చేశారు. సీపీఐ(ఎం) నేతలు, ఇళ్ళపై దాడులకు తెగబడ్డారు. ప్రభుత్వ వాహనాలను తగలబెట్టారు. దీనికి ఫుల్ స్టాప్ పడాలంటే మళ్లీ కోర్టు జోక్యం తప్పదేమో. లేకుంటే ఇది ఇంతటితో ఆగే పరిస్థితి కనిపించడం లేదు.

శబరిమలను రాజకీయంగా వాడుకునేందుకు పార్టీలు అత్యుత్సాహం చూపిస్తున్న క్రమంలో దీన్ని మరింత పెంచి పోషించడం ఖాయం. మరి దీని పర్యవసానాలు ఎలా ఉంటాయో కానీ, ధర్మం , న్యాయానికి పోరాటంలో చొరబడిన రాజకీయం కొత్త చిచ్చును రేపుతోంది. ఇది ఆరని మంటేనా అన్న అనుమానాలు కూడా కలుగుతున్నాయి



> “ *కేరళలోని శబరిమల ఇపుడు రగులుతోంది. ఎంతలా అంటే అగ్గి పుల్ల గీయకపోయినా అక్కడ మంటలు రాజుకుంటున్నాయి. నిన్నటి వరకూ శరణం అయ్యప్పా అని ఘోషించిన కొండల్లో ఇపుడు రణమే శరణ్యం ఐంది. దీనికంతటికీ అచార ధర్మాన్ని ధిక్కరించడం, న్యాయాదేశం అనుకూలంగా ఉందని తెగించి ముందుకు పోవడం. అందుకే ఇది ధర్మానికి న్యాయనికి ఏర్పడిన ఘర్షణగా చెప్పాలి. ధర్మం ఏం చెబుతుందో అక్కరలేని వారు దానితో సంఘర్షి స్తున్నారు. న్యాయమే గెలవాలని పట్టుపడుతున్నారు. ఈ రెండిటికీ తగవు రాజుకున్న వేళ పవిత్రమైన కొండల్లో ఆవేశకావేశాలు పెచ్చరిల్లుతున్నాయి. దాదాపు నెలన్నర రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం ఒక తీర్పును వెలువరించింది. శబరిమలలో ఎవరైన ప్రవేశించవచ్చు అని ఆ తీర్పు సారాంశం. దానిని పట్టుకుని నాటి నుంచి నేటి వరకూ అక్కడ సాగుతున్న పోరాటంలో రెండు రోజుల క్రితం ఓ కీలకమైన మలుపుగా పరిణామం ఒకటి చోటు చేసుకుంది. యాభై ఏళ్ల వయసు లోపు వయసు కలిగిన మహిళలు శబరిమలలో ప్రవేశించవచ్చునన్న కోర్టు తీర్పు మేరకు బిందు అమ్మినికి 42 ఏళ్లు. కనకదుర్గకు 41 ఏళ్లు వయసు ఉన్న ఇద్దరు మహిళలు శబరిమలలో అయ్యప్ప దర్శనం చేసుకున్నారు. వీరు యూనిఫారంలో ఉన్న పోలీసులు, మఫ్టీలో ఉన్న పోలీసులు సాయంతో వెళ్ళారు. ఈ నెల 2న తెల్లవారుజామున మూడుగంటలకు ఈ దర్శనం జరిగింది. దాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయ్ ధ్రువీకరించారు కూడా. ంతే ఆ వార్త దావానలంలా వ్యాపించింది. మొత్తం కేరళ అగ్ని గుండమైపోయింది.* ”

అంతర్గత చైతన్యమే స్వేచ్ఛ

మనుషులు స్వేచ్ఛ గురించి మాట్లాడుతూనే ఉంటారు. కానీ, వారికి కావలసినది అసలైన స్వేచ్ఛ కాదు, బాధ్యతా రాహిత్యం. వారు స్వేచ్ఛ కావాలం టారు. కానీ, లోలోపలవారు అచేతనంగా కోరుకునేది బాధ్యతా రాహిత్యం. విచ్చలవిడి తనానికి అనుమతి పత్రాలే. అది మరీ పిల్లచేష్ట. పరిణతి చెందడమే స్వేచ్ఛ. బాధ్యతను స్వీకరిం చేందుకు సిద్ధంగాఉన్నప్పుడే స్వేచ్ఛ లభిస్తుంది. ప్రపం చం స్వేచ్ఛగా లేదు. ఎందుకంటే, మనుషులు పరిణతి చెందలేదు. విప్లవకారులు అనేక శతాబ్దాలుగా అనేక విషయాలపై చేసిన ప్రయత్నాలన్నీ విఫలమయ్యాయి. ఆదర్శవాదులందరూ “మనిషికి ఎలా స్వేచ్ఛ కలిగిం చాలి?”అని ఎప్పుడూ ఆలోచిస్తుంటే, దాని గురించి ఎవరూ ఏమాత్రం పట్టించుకోరు. ఎందుకంటే, అన్నీ ఏకమైతే తప్ప మనిషి స్వేచ్ఛగా ఉండలేడు. బుద్ధుడు, మహావీరుడు, క్రీస్తు, మహమ్మద్, జరతూష్ట్రలు మాత్రమే స్వేచ్ఛగా ఉండగలరు. ఎందుకంటే, వర్తమానంలో ఎరుకతో ఉండడమే స్వేచ్ఛ. ఎరుక లేనివారికే ప్రభుత్వం, పోలీసులు, న్యాయస్థానాలు అవసరమవుతాయి. అప్పుడు స్వేచ్ఛ తగ్గిపోతుంది. అంటే, కేవలం పేరుకుమాత్రమే స్వేచ్ఛ ఉంటుంది తప్ప, నిజానికి అది ఎప్పుడూ ఉండదు. ప్రభుత్వాలు ఉన్నప్పుడు స్వేచ్ఛ ఎలా ఉంటుంది? అది అసంభవం. అయితే స్వేచ్ఛకోసం ఏం చెయ్యాలి? ప్రభుత్వాలు లేకపోతే అరాచకత్వముంటుంది. అది స్వేచ్ఛకాదు, పిచ్చి. ఇప్పుడున్న దానికన్న అది మరీ అధ్వాన్నంగా ఉంటుంది. మీరు అప్రమత్తంగా ఉండరు కాబట్టి, పోలీసులు అవసరం. లేకపోతే, రహదారుల కూడలిలో వారు ఉండవలసిన అవసరమేముంది? ప్రజలందరూ అప్రమత్తులైతే పోలీసుల అవసరముం డదు. కాబట్టి, వారిని తొలగించవచ్చు. కానీ, ప్రజలు చైతన్యవంతులుకారు. అందుకే పోలీసులు అవసరమ య్యారు. కాబట్టి, నేను స్వేచ్ఛ గురించి చెప్తున్నానంటే అర్థం బాధ్యతాయుతంగా ఉండమని. మీరు ఎంత ఎక్కువ బాధ్యతతో ఉంటారో అంత ఎక్కువ స్వేచ్ఛగా ఉంటారు. అలాగే, మీరు ఎంత ఎక్కువ స్వేచ్ఛగా ఉంటారో అంత ఎక్కువ బాధ్యతతో ఉంటారు. అప్పుడు “మీరుచేసే పని పట్ల, మీరు మాట్లాడే మాట పట్ల” మీరు చాలా అప్రమత్తంగా ఉండాలి. చివరికి మీ హావభావాలపట్ల కూడా మీరు చాలా అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే, మిమ్మల్ని నియంత్రించేందుకు ఎవరూ ఉండరు. “మీరు స్వేచ్ఛగా ఉన్నారు”అని నేనంటున్నానంటే అర్థం “మీరే దేవుడు”అని. అంతేకానీ, “స్వేచ్ఛ” విచ్చలవిడి తనానికి ఇచ్చే అనుమతి పత్రం కాదు. అదొక అద్భుతమైన క్రమశిక్షణ. నలభైయ్యేదేళ్ళగా నేను నిర్మించుకున్న జైలులోనే చాలాకాలం జీవించాను. అయితే మరింత స్వేచ్ఛగా ఉండొచ్చని ఇప్పుడు నాకు తెలిసింది. కానీ, సురక్షి తమైన ప్రదేశంతోపాటు మంచి వాతావరణం కూడా ఎదిగేందుకు అవసరమని మీకనిపిస్తే, అప్పుడేం చెయ్యాలి? ఎప్పుడైనా, ఎక్కడైనా స్వేచ్ఛగా ఉండేదెలా? దాని గురించి నాలో తిరుగుబాటు కలుగుతోంది. అందుకు నేను బాధపడుతున్నాను. స్వేచ్ఛకు బాహ్యం తో ఎలాంటి సంబంధంలేదు. అది అంతర్గత చైత న్యానికి సంబంధించినది. మీ చైత న్యం స్వేచ్ఛగాఉంటే ఎప్పుడైనా, ఎక్కడైనా-చివరికి సంకెళ్ళతో బంధించి జైలులోపెట్టినా- మీరు స్వేచ్ఛగా ఉండగలరు. అలాగే మీ చైతన్యానికి స్వేచ్ఛలేకపోతే మీకు సంకెళ్ళలేకపోయినా, మీరు జైలులో లేకపో యినా, చివరికి మీరు మీ సొంత ఇంట్లోనే ఉన్నా మీరు ఖైదీయే. మీరు బాహ్య స్వేచ్ఛ, అంతర్గత స్వేచ్ఛలతో తిక మక పడుతున్నారు. బాహ్య స్వేచ్ఛకు సంబంధిం చినం తవరకు మీరు ఎప్పటికీ పూర్తిగా స్వేచ్ఛగా ఉండలేరు. ఎందుకంటే, మీరు ఒంటరివారు కాదు. మీ చుట్టూ అనేకమంది ఉంటారు.

దిన ఫలాలు

ఆదివారం 6-1-2019

మేషం: అనుకోని ప్రయాణాలు లాభిస్తాయి. ఇంటాబయటా ఎదురైన చికాకులు తొలగిపోతాయి. మానసిక ప్రశాంతత పొందుతారు. పనులలో విజయం సాధిస్తారు.

వృషభం: చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తి చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. ఆర్థికపరిస్థితి అంతంతమాత్రం.

మిథునం: మీ మాటకు విలువ పెరుగుతుంది. ముఖ్యమైన వ్యవహారాలలో పురోగతి సాధిస్తారు. బంధువులతో ఉల్లాసంగా గడుపుతారు. నూతన పరిచయాలు పెరుగుతాయి.

కర్కాటకం: చేపట్టిన పనులలో ఆటంకాలు ఎదురైనా సన్నిహితుల సాయంతో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుంచి కీలక సమాచారం అందుకుంటారు.ఉల్లాసంగా గడుపుతారు.

సింహం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. సోదరుల నుంచి శుభవార్తలు వింటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. ఆస్థి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

కన్య: దూరప్రాంతాల నుంచి అరుదైన ఆహ్వానాలు అందుతాయి. భూ, గృహయోగాలు పొందుతారు. ముఖ్యమైన విషయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

తుల: ఋణాలు తీరుస్తారు. ఆర్థికపరిస్థితులు మెరుగుపడతాయి. చేపట్టిన పనులలో ఎదురైన ఆటంకాలు తొలగిపోతాయి. ఆరోగ్యం, వాహనాలు నడిపే విషయంలో నిర్లక్ష్యం తగదు.

వృశ్చికం: కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ఆత్మీయులతో కలిసి ఆనందంగా గడుపుతారు. విందువినోదాలలో పాల్గొంటారు. దూరప్రాంతాల నుంచి వచ్చిన ఆహ్వానాలు.

ధనుస్సు: కొత్త పనులకు శ్రీకారం చుడతారు. ఆర్థిక ప్రగతి సాధిస్తారు. మీ మాటకు విలువ పెరుగుతుంది. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కాంట్రాక్టులు లాభిస్తాయి.

మకరం: నూతన పరిచయాలు పెరుగుతాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పాతబాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతస్థితిని అందుకుంటారు.

కుంభం: ఆర్థికపరిస్థితులు అంతంతమాత్రంగా ఉంటాయి. చేపట్టిన పనులలో జాప్యం జరుగుతుంది. గృహనిర్మాణ ఆలోచనలు నిదానంగా సాగుతాయి. సోదరుల నుంచి ధన, వస్తులాభాలు

మీనం: చేపట్టిన పనులు పూర్తిచేస్తారు. బంధువులతో ఆనందంగా గడుపుతారు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారమవుతాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

నెత్తుటి మరక నిర్భయ

ఆ నెత్తుటి మరకలు ఇంకా ఆరనేలేదు.. ఆ దేహానికైన గాయం ఇంకా మానలేదు..బాధితురాలు పెట్టిన కేకలింకా వినిపిస్తూనే ఉన్నాయి.. నిర్భయ ఈ లోకాన్ని విడిచి నేటికి ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కథనం..




అది 2012 సంవత్సరం డిసెంబర్ 16వ తేది.. సాయంత్రం సినిమా చూసి తన స్నేహితుడితో పాటు నిర్భయ బస్సు ఎక్కింది. ఆరుగురు ప్రయాణికులున్న ఆ బస్సు నరకం వైపు వెళ్తున్నదని తెలుసుకోలేక పోయింది. అప్పటికే పీకలదాకా మద్యం సేవించి ఉన్న ఆరుగురు నిర్భయ స్నేహితుడిని చితకబాది ఆమెపై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు. కదులుతున్న బస్సులోనే గంటకుపైగా పాశవికంగా లైంగిక దాడి చేసి చివరకు ఇద్దరినీ బస్సులోంచి బయటకు తోసేశారు. అచేతనంగా, వివ్ర స్తంగా పడిఉన్న నిర్భయను చూసి పోలీసులకు సమాచారం అందిం చారు. వెంటనే ఆమెను సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చేర్చారు. డిసెంబర్ 26న నిర్భ యను మెరుగైన చికిత్సకోసం సింగపూర్‌లోని మౌంట్ ఎలిజబెత్ ఆసుపత్రికి తరలించారు. లాభం లేకుండా పోయింది.చివరికి చికిత్స తీసుకుంటూ డిసెంబర్ 29న నిర్భయ ప్రాణాలు విడిచింది. ఈ దుర్ఘటన దేశమంతా చలించిపోయేలా చేసింది. ఊరు, వాడను ఏకం చేసింది. గల్లీల్లో చేసిన నినాదం ఢిల్లీని కదిలించింది. ఆరేండ్ల కిందట ఢిల్లీలో జరిగిన ఈ నిర్భయ ఘటన నెత్తుటి మరకను, దేహానికి అయిన గాయాన్ని మాన్పలేకపోయింది. క్షణాలు నిమిషాలవుతున్నాయి. నిమిషాలు గంటలవు తున్నాయి. గంటలు రోజులవుతున్నాయి. ఆ రోజులు గడుస్తున్నాయి. నెలలు తిరిగి క్యాలెండర్లు ఖతం అవుతున్నాయి. ఎట్టకేలకు ఆరేండ్ల తర్వాత న్యాయం కోసం కండ్లు కాయలు కాసేలా ఎదురుచూసిన ఆ కుటుంబం కళ్లలో ఒక రకమైన ఆనందం వచ్చింది. ప్రత్యేక కోర్టుల పేరుతో జరిపిన జాప్యం కావొచ్చు, చట్టాల పేరుతో జరిగిన ఆలస్యం కావొచ్చు ఆరేళ్లకు నిందితులకు శిక్షపడే లా చేసింది.

చరిత్రలో - జనవరి 6

1847 : ప్రసిద్ధ వాగ్గేయకారుడు త్యాగయ్య మరణం.(జ.1767)
1852 : అంధులకు లిపిని (బ్రెయిలీ లిపి) రూపొందించిన లూయీ బ్రెయిలీ మరణం.(జ.1809)
1867 : స్వాతంత్ర సమరయోధుడు బయ్యా నరసింహేశ్వరశర్మ జననం.
1929 : మదర్ తెరెసా భారత దేశంలోని కలకత్తా నగరం వచ్చి పేదలకు మరియు రోగులకు సేవ చేసే కార్యక్రమం మొదలుపెట్టారు.
1932 : ప్రముఖ సంగీత విద్వాంసులు మరియు రేడియో కళాకారులు బలిజేపల్లి రామకృష్ణశాస్త్రి జననం.
1959 : ప్రముఖ భారత క్రికెట్ క్రీడాకారుడు కపిల్ దేవ్ జననం.
1971 : ప్రసిద్ధ భారతీయ ఇంద్రజాలికుడు పి.సి.సర్కార్ మరణం.
2014 : తెలుగు సినీ నటుడు ఉదయ్ కిరణ్ మరణం.
1966 : ప్రసిద్ధ సంగీత దర్శకుడు, గాయకుడు ఎ.ఆర్.రెహమాన్ జననం. ఎ. ఆర్. రెహమాన్ పేరుతో పేరుగాంచిన అల్లా రఖా రెహమాన్ (జ.6 జనవరి 1967) ఒక ప్రముఖ భారతీయ సంగీత దర్శకుడు, స్వరకర్త, గాయకుడు, గీత రచయిత, నిర్మాత, సంగీతకారుడు, మరియు దాత. రెహమాన్ జన్మనామం ఎ. ఎస్. దిలీప్ కుమార్. తండ్రి నుంచి సంగీత వారసత్వం పుచ్చుకున్న రెహమాన్ చిన్నతనంలో తండ్రి మరణంతో కుటుంబాన్ని పోషించడానికి పలువురు సంగీత దర్శకుల దగ్గర సహాయకుడిగా పనిచేశాడు. వాణిజ్య ప్రకటనలకు సంగీతం సమకూర్చాడు. తర్వాత మణిరత్నం దర్శకత్వంలో వచ్చిన రోజా చిత్రానికి కూర్చిన సంగీతంతో మంచి పేరు వచ్చింది. మొదటి సినిమాతోనే ఉత్తమ సంగీత దర్శకుడిగా జాతీయ పురస్కారం దక్కింది.

మహాభారతం

అశ్వత్థామ ప్రతిజ్ఞ



అశ్వత్థామ చనిపోయాడని భీముడు అరచి చెప్పినా నమ్మలేదు ద్రోణుడు. ధర్మరాజుని నిజం చెప్పమని అడిగాడు.‘నిజమే! అశ్వత్థామ చనిపోయాడు’ అన్నాడు ధర్మరాజు గట్టిగా.‘పట్టపుటేనుగది’ అని మనసులో అనుకున్నాడు. అంతే! ద్రోణుడు అస్త్ర సన్యాసం చేశాడు. అదే అదనుగా ద్రోణుని సమీపించాడు ధృష్టద్యుమ్నుడు. జుత్తు పట్టుకుని కత్తితో అతని కంఠాన్ని ఖండించబోతోంటే...‘వద్దు! వద్దు’ అంటూ అర్జునుడు పరుగున వస్తూ కేకలు వేశాడు. ధర్మరాజు కూడా ‘గురుదేవుల్ని చంపొద్దు! అతన్ని బంధించి తీసుకురా’ అన్నాడు. అవేవీ వినిపించుకోలేదు ధృష్టద్యుమ్నుడు. కసిగా ద్రోణుని శిరస్సును ఖండించాడు. తర్వాత అతని శరీరాన్ని కూడా ఖండ ఖండాలు చేసి వాటిని గాలిలోకి విసిరేసి గొంతెత్తి సింహనాదం చేశాడు. అలా సింహనాదం చేస్తోన్న ధృష్టద్యుమ్నుని గుచ్చి కౌగిలించుకున్నాడు భీముడు. అభినందించాడు. ఇద్దరూ సంతోష పారవశ్యంతో నృత్యం చేశారు. అది చూసి దుర్యోధనుడు తట్టుకోలేక చెమర్చిన కళ్ళతో తల దించుకున్నాడు. దిక్కు తోచని వాడిలా యుద్ధరంగంలో అటూ ఇటూ పరుగులు తీశాడు. దుశ్శాసనుడు, కృపాచార్యుడు, రాధేయుడు, కృతవర్మ, శల్యుడు...వారంతా దుర్యోధనుని చూసి జాలి చెందారు. భయభ్రాంతులై ‘ఊహించని పరిణామం ఇది! తక్షణ కర్తవ్యం’ అంటూ ఆలోచనలో పడ్డారు. ముక్క ముక్కలయిన ద్రోణుని చూడలేక అక్కణ్ణుంచి తొలగిపోయారు. ప్రముఖులే అలా తొలగిపోతుంటే సామాన్య సైన్యం సంగతి చెప్పాలా! వారంతా భయాందోళనలతో పలాయనాలు ప్రారంభించారు. ఆ విశాల రణరంగంలో వేరొక చోట పాండవేయ సైన్యాలతో పోరాడుతున్న అశ్వత్థామ, పరుగులు తీస్తోన్న స్వపక్ష సైన్యాన్ని చూసి కీడేదో శంకించాడు. దుర్యోధనుని సమీపించాడు.

“ఏమయింది మహారాజా! ఎందుకిలా మన సైన్యం చెదిరిపోతోంది. కృప కర్ణాదులు ఎందుకలా విషణ్ణ వదనులై ఉన్నారు” అడిగాడు. సమాధానం చెప్పేందుకు తలెత్తిన దుర్యోధనుని కళ్ళలో కన్నీళ్లు చూసి ఆశ్చర్యపోయాడు.“ఏమయింది మహారాజా! ఎందుకా కన్నీరు” ఆందోళన చెందాడు అశ్వత్థామ. అప్పుడు కల్పించుకున్నాడు కృపాచార్యుడు. అశ్వత్థామతో ఇలా అన్నాడు.“ఏం చెప్పమంటావు నాయనా! జరగరానిది జరిగిపోయింది. నీ తండ్రి ద్రోణుడు మరణించాడు ”కృపాచార్యుని మాటకు నిలువెల్లా వణికి పోయాడు అశ్వ త్థామ. ‘ఇది నిజమా’ అన్నట్టుగా అతని కళ్ళల్లోకి చూశాడు. “నిజమే నాయనా! శ్రీకృష్ణుని కపటోపాయంతో పాండవు లంతా కలసికట్టుగా ద్రోణుని చంపారు. నీ పేరుతో ఉన్న పట్టపుటేనుగుని భీముడు ముందు చంపి ‘అశ్వత్థామ చనిపోయాడు’ అని గొంతెత్తి అరిచాడు. విన్న నీ తండ్రి నిజం చెప్పమని ధర్మరాజుని అర్థిస్తే అతను కూడా ‘అశ్వత్థామ చనిపోయాడు’ అనే అన్నాడు. అంతే! నీ తండ్రి అస్త్ర సన్యాసం చేశాడు. అదే అదనుగా ధృష్టద్యుమ్నుడు నీ తండ్రిని ఖండ ఖండాలు చేశాడు” చెప్పాడు కృపాచార్యుడు. “అర్జునుడు, ధర్మరాజు ఎంతగా వద్దన్నా వినిపించుకోలేదు ధృష్టద్యుమ్నుడు. నీ తండ్రి జుత్తు పట్టుకుని అతని శిరస్సును ఖండించాడు” చెప్పాడు మళ్ళీ.

“ద్రోణుని మరణంతో మన సైన్యాలు దిక్కు తోచక పరుగులు తీస్తున్నాయి. మహారాజు కన్నీరు పెట్టుకున్నది అందుకే” అన్నాడు కృపాచార్యుడు.చెప్పిందంతా విని తట్టుకోలేని బాధతో గట్టిగా కళ్ళు మూసుకున్నాడు అశ్వత్థామ. మూసుకున్న కనురెప్పల్ని దాటి చెలియలి కట్ట దాటిన సముద్రంలా కన్నీరు స్రవిస్తోంటే...‘తండ్రీ’ అంటూ కుప్పకూలిపోయాడు. గుండెలు బాదుకుని రోదించాడు. కృపాచార్యుడు అతన్ని లేవదీసి ఓదార్పుగా దగ్గరగా తీసుకున్నాడు. కళ్ళు తెరచి చూశాడు అశ్వత్థామ. అప్పుడు అతని కళ్ళు ఎర్రగా నిప్పుల్లా ఉన్నాయి. చెలరేగుతోన్న రోషావేశంతో దుస్సహ శోకంతో దుర్యోధనునితో ఇలా అన్నాడతను.“మరణం ఎవరికయినా చప్పదు. యుద్ధరంగంలో మరణం కన్నా కోరదగింది కూడా ఏదీ ఉండదు. అయితే ఆ దుర్మార్గుడు ధృష్టద్యుమ్నుడు నా తండ్రిని వధించాడన్న వార్తను నేను తట్టుకోలేకపోతున్నాను. జుత్తు పట్టుకుని మరీ నా తండ్రి శిరస్సును ఖండించాడంటే...వాడి అంతు చూడందే నేను నిద్రపోను. మహాస్త్రవేత్త నా తండ్రిని ఒకానొక అల్పుడు వధించడమా? అశ్వత్థామకు ఇంతకన్నా అవమానం లేదు. దీనంతటికీ కారణం ఆ ధర్మరాజు. నిత్య సత్యవ్రతుడని బిరుదతనికి. అలాంటి వాడు గురు ద్రోహానికి పాల్పడ్డాడు. ఇక ఉపేక్షించేది లేదు. ఈ గుండె మంట చల్లారాలంటే ధర్మరాజు అంతు చూడాల్సిందే”

సంచలన వార్తాపత్రిక
లీడర్
అనకాపల్లి
విశాఖపట్నం
ఆదివారం 6-1-2019

చంద్రన్న సంక్రాంతి సరుకుల పంపిణీ

జీవీఎంసీ పరిధి విలీన గ్రామమైన కొప్పాకలో చంద్రన్న సంక్రాంతి సరుకులను జన్మభూమి కమిటీ సభ్యులు ఎం.గోపాలరావు, వానపల్లి బాబూరావు (పాపారావు), బోయిన మురళీ చేతులమీదుగా అందించారు.

-న్యూస్‌లీడర్, అనకాపల్లి.



రైతుల అభివృద్ధికి ప్రణాళిక : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల

అనకాపల్లి రూరల్, న్యూస్‌లీడర్: మండలంలోని జన్మభూమి – మా ఊరు కార్యక్రమం కొత్తూరు, పిసినికాడ, భట్లపూడి గ్రామాలలో శనివారం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ కొత్తూరులో పంచాయతీలో ఇంటికి తిరిగి పరిశీలించిన ఎమ్మెల్యే పీలా ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కొత్తూరు, భట్లపూడి గ్రామాలలో సీసీరోడ్లు వేసిన ఎమ్మెల్యే పీలాదేనని అభినందించారు. భట్లపూడిలో జరిగిన జన్మభూమి సభలో ఎమ్మెల్యే పీలా మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిపై రాయుడుపేటకు చెందిన వర్షిణి అనే ఒక చిన్నారి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిపై అక్కడున్నవారందరికి అర్థమయ్యే రీతిలో వివరించారు. అందుకుగాను చిన్నారిని ఎమ్మెల్యే పీలా అభినందించారు. అనంతరం రైతుల సంక్షేమమే ధ్యేయంగా రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా రూపకల్పన చేస్తున్నారని, రైతులకు రుణమాఫీ చేసిన ఘనత టీడీపీ ప్రభుత్వానిదేనన్నారు. దీర్ఘకాలిక సమస్యగా ఉన్న ఏలేరు కాలువపై వంతెన నిర్మాణం తక్షణమే చేపట్టాలని గ్రామస్తులు కోరిన వెంటనే సంబంధిత అధికారులను అనుమతిని పొంది నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే తెలిపారు. కాలువ అవతల ఉన్న రైతులకు మేలు జరిగేందుకు ఈ వంతెన తక్షణమే చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగుపాం నాగేశ్వరరావు ఎంపీటీసీ జెర్రిపోతుల ఉమామహేశ్వరి, మళ్ల సాయి లక్ష్మి, కోన కుమారి, మాజీ సర్పంచులు, మేడిశెట్టి రాధ, దాడి కమల, జెర్రిపోతుల శ్రీనివాసరావు, మళ్ల శ్రీను, మేడిశెట్టి నూకరాజు, కొణతాల శ్రీనివాసరావు, అధికారులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో... ఆరవ విడత జన్మభూమితో నియోజకవర్గంలో సంక్షేమ పథకాలు అందని వ్యక్తి ఎవరు ఉన్నా గుర్తించి పూర్తి చేయడం జరుగుతుందని స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. శనివారం ఎలమంచిలి మున్సిపాలిటీలో 10, 11 వార్డులలో నిర్వహించిన జన్మభూమి మన ఊరు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జాతీయ స్థాయిలోనే ఆంధ్రప్రదేశ్‌కు సంక్షేమ పథకాలు అమలులో మొదటి స్థానంలో ఉందని అన్నారు. నవ్యాంధ్ర ఏర్పాటులో ఎన్ని ఒడుదుడుకులు వచ్చినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రజల సంక్షేమ విషయంలో వెనుకడుగు వేయకుండా ఎన్నికలలో ఇచ్చిన హామీల కంటే ప్రజలకు ఏది అవసరమైతే ఆ పథకాన్ని తక్షణం అమలు చేసి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడిన తరువాత ఆర్థిక పరిస్థితులలో ఉన్న దీనిని గుర్తించిన ముఖ్యమంత్రి మున్సిపాలిటీలకు కూడా అదనపు నిధులిచ్చి మౌళిక వసతులు కల్పించడంలో పూర్తిగా సహకరించారని, త్వరలోనే ప్రతి ఇంటికి మంచినీటి కొళాయిలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, నివాసం గృహం లేనివారికి అడిగిన వెంటనే ఎన్టీఆర్ గృహ వసతి కింద ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ కొటారు సాంబ, కౌన్సిలర్లు సత్యవతి, పడాల సూరిబాబు, బొడ్డేడ చంద్రరావు, మున్సిపల్ కమిషనర్ బాకూరి ప్రసాద్‌రాజు, ఆర్వో పట్నాయక్, డీఈ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో... గిరిజన ప్రాంతాలలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ఏర్పాటు చేసిందని మాడుగుల తహశీల్దార్ లోకవరపు రామారావు అన్నారు. శనివారం ఉదయం అవురువాడ వీరనారాయణం గ్రామంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గిరిజనుల సమస్యలు గుర్తించి వాటిని ప్రభుత్వానికి తెలియజేసి వెంటనే పరిష్కరించే విధంగా ఏర్పాటు చేస్తామని ఆయన తహశీల్దార్‌కు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా గిరిజన ప్రాంతాలైన కొండవీధి, పెద్ద సారాద, కాగిత, చిన సారాద గ్రామాలలో సీసీరోడ్లులేవని, వాటిని వెంటనే ఏర్పాటు చేయాలని గిరిజనులు కోరారు. అవురువాడ వీరనారాయణం



కిరోసిన్ పంపుసెట్ అందిస్తున్న ఎమ్మెల్యే పీలా

గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు పర్మినెంట్ భవనాలు లేవని, వాటిని అధికారులు ఏర్పాటు చేయాలని కొంత మంది గిరిజనులు తెలిపారు. అంగన్వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన చిన్నారుల పౌష్టికాహారాన్ని చిన్నారులకు అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంగన్వాడీ కార్యకర్తలకు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఎంపీటీసీ చింతలపాటి కళ్యాణ చక్రవర్తి, పంచాయతీ కార్యదర్శి కె.జగదీష్, వీఆర్వో చిరంజీవితో పాటు కింతలి ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీ ఎంపీలను సస్పెండ్ చేయడం అన్యాయం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పీలా

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: గత ఎన్నికల ముందు తిరుపతి వెంకన్న సాక్షిగా ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విశాఖకు రైల్వేజోన్ ఇస్తానని చెప్పిన చెప్పిన దేశ ప్రధాని నరేంద్రమోదీకి వచ్చే ఎన్నికలలో తగిన గుణపాఠం చెప్పేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఉదయం తెలుగుదేశంపార్టీ ఎంపీలు సస్పెండ్‌కు నిరసనగా తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో ఏర్పాటయిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పార్లమెంట్ స్థాయి తగ్గకుండా రాష్ట్ర ప్రయోజనాల కోసం తమ నిరసనను తెలియజేస్తుంటే తమ గొంతు నొక్కేందుకు సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. విభజన చట్టంలో పొందుపరిచిన ఏ ఒక్క హామీని అమలు చేయకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మోదీ ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన 25వేల కోట్లు ఆస్తులు తెలంగాణా రాష్ట్రమైన హైదరాబాదు ఉన్నప్పటికీ ఆ ఆస్తులను తమ రాష్ట్రానికి ఇవ్వకుండా అన్యాయం చేస్తున్నారని అన్నారు. తమను సస్పెండ్ చేసినప్పటికీ రాష్ట్ర ప్రయోజనాల కోసం సోమవారం నుంచి ఢిల్లీ పార్లమెంట్ ముందు గాంధీ విగ్రహం వద్ద తమ నిరసనను దేశ ప్రజలందరికి తెలియజేసే విధంగా ఆందోళన చేస్తామని ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు. జిల్లాపార్టీ అధ్యక్షులు, ఎలమంచిలి శాసన సభ్యులు పంచకర్ల రమేష్‌బాబు మాట్లాడుతూ విభజన హామీలు అమలు కోసం పార్లమెంట్‌లో శాంతియుతంగా పోరాటం చేస్తున్న తెలుగుదేశంపార్టీ ఎంపీలను నరేంద్రమోదీ ప్రభుత్వం సస్పెండ్ చేయడం అన్యాయమని అన్నారు. మోదీ ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటాన్ని ఆపేదిలేదన్నారు. ఢిల్లీని తలదన్నే రాజధానిని ఆంధ్రప్రదేశ్‌కు నిర్మిస్తామని మోదీ చెప్పిన హామీ ఏమైందని రమేష్‌బాబు ప్రశ్నించారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ గత ఎన్నికల ముందు ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని దేశ ప్రధాని నరేంద్రమోదీయే స్వయంగా చెప్పారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాటమార్చడం ఎంతవరకు సమంజసమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి ఎంపీ అవంతి, ఎమ్మెల్యేలు పంచకర్ల, పీలా పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు, పట్టణ టీడీపీ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, టీడీపీ నాయకులు డాక్టర్ సత్యవతి, డాక్టర్ విష్ణుమూర్తి, మళ్ల సురేంద్ర, కొణతాల వెంకటరావు, కొణతాల రత్నకుమారి, గుత్తా ప్రభాకర్‌చౌదరి, కొణతాల నూకునాయుడు, గోల్డ్ వాసు, తాకాశీ ఉమామహేశ్వరరావు (బాబు), తాడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పూరిల్లు దగ్ధం

నాతవరం, న్యూస్‌లీడర్: మన్యపురట్ల గ్రామంలో శనివారం తెల్లవారుజామున 4 గంటలకు పూరిల్లు అగ్నికి దగ్ధమైంది. గడాసుల సూరిబాబుకు చెంది న పూరిల్లు ఉదయం షార్టుసర్క్యూట్ కార ణంగా మంటలు వ్యాపించాయి. దీంతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు వచ్చి మంటలు ఆర్పే సరికి పూరిల్లు కాలిపోయింది. ఇంట్లో విలువైన వస్తువులు కాలిబూడిదయ్యాయి. సుమారు రూ.40వేల ఆస్తి నష్టం సంభవించిందని, ప్రభుత్వ ఆదుకోవాలని కోరారు.

ఉత్సాహంగా క్రికెట్ పోటీలు

నర్సీపట్నం, న్యూస్‌లీడర్: అయ్యన్న చాంపియన్ షిప్ లీగ్-15 పోటీలు మండలాల వారీగా ప్రారంభమయ్యాయి. ముందుగా నాతవరం, గొలుగొండ మండలాలకు ఈ పోటీలు శనివారం జరిగాయి. మంత్రి అయ్యన్న తనయుడు చింతకాయల విజయ్ పర్యవేక్షించి పలు సూచనలు సలహాలు అందించారు. మండలాల వారీగా మ్యాచ్‌లు జరుగుతున్నాయని చెప్పారు.



మాట్లాడుతున్న విజయ్

6న తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆత్మీయ సమావేశం

మాడుగుల, న్యూస్‌లీడర్:

మాడుగులలో 6వ తేదీ ఆదివారం ఉదయం పార్థసారథి ఆలయం సమీపంలో మాడుగుల తూర్పుకాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సుమారు నాలుగువేల మందితో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు, ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్‌నాథ్, మాజీ శాసన సభ్యులు కరణం ధర్మశ్రీ హాజరవుతున్నారని సంఘ సభ్యులు తెలిపారు.

జన్మభూమి వలన ప్రజలకు ఒరిగిందేమీ లేదు



పెద్దాడ రామశంకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జన్మభూమి-మా ఊరు కార్యక్రమం వల్ల ప్రజలకు ఎటువంటి ప్రయోజనం లేదని వైసీపీ మాజీ జిల్లా యువజన విభాగం కార్యదర్శి పెద్దాడ రామశంకర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనా రాయణ సభలో చెప్పినటువంటి మాటలు చాలా హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. దిబ్బపాలెంలో అరకొర సమస్యలు తప్పితే గ్రామం అంతా ఎంతో అభివృద్ధి చేశామని చెప్పడమే దీనికి నిదర్శనమన్నారు. అభివృద్ధి అంటే అర్హులైనవారికి పింఛన్లు, రేషన్ కార్డులు ఇవ్వడం అనుకుంటారు తప్ప గ్రామంలో గల ప్రధాన సమస్యలేవీ ఇంత వరకు పరిష్కారం కాలేదన్నారు. ప్రధానంగా తుమ్మపాల నుంచి దిబ్బపాలెం గ్రామానికి వచ్చే ప్రధాన రహదారి చాలా ఏళ్లుగాఅభివృద్ధి నోచులేదన్నారు. ఈ రహదారి కేవలం 12 అడుగులు మాత్రమే వెడల్పు ఉండడంతో గ్రామానికి వచ్చే వారు వెళ్లేవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిలో క్వారీలు, ఇటుక బట్టీలు అధికంగా ఉన్నా యి.దీంతో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుండడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయినాదీనిపై ఎమ్మెల్యే ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. అలాగే రహదారిలో ఇరువైపుల గల భూములకు సుమారుఐదడుగుల ఎత్తున ఉండడంతో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహించిన కిందపడి పెద్ద ప్రమాదం పొంచి ఉంది. అలాగూ కొంతమేర రహదారికి ఇరువైపుల లోతైన కాలువలుకూడా ఉండడంతో ఈ మార్గం గుండా పయాణాలు సాగించేవారు తీవ్ర భయభ్రాంతులకు గురువుతున్నారు. ఇప్పటికైన ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాం.

10న ఛలో విజయవాడ

ఎలమంచిలి, న్యూస్‌లీడర్:

గత 20రోజుల నుంచి నిరాహార దీక్షలు చేస్తున్న సహకార సంఘ ఉద్యోగులు ప్రభుత్వానికి తమ గోడు వినిపించుకునేందుకు 10వ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూనియన్ వైస్ ప్రెసిడెంట్ టి.సన్యాసిరావు తెలిపారు. ఎలమంచిలి జిల్లా కోపరేటివ్ బ్యాంకు వద్ద బ్రాంచి పరిధిలో ఉన్న సహకార సంఘాల ఉద్యోగులంతా తమ సమస్యలను పరిష్కరించాలని గత 20 రోజుల నుంచి రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తున్నారు. స్పందన లేకపోవడంతో పదవ తేదీన ఛలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం నుంచి సరైన స్పందన లేకపోతే ఈ నెల 17వ తేదీన నుంచి సమ్మె మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె.కోటేశ్వరరావు, ఎం.పంచముఖి, శివరామకృష్ణ, ఎం.అప్పారావు, సీహెచ్ ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా వివేకానంద జయంతి వేడుకలు



విజేతలకు జ్ఞాపికలను అందించిన ట్రస్టు ఛైర్మన్ విష్ణుమూర్తి

అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: శ్రీవివేకానంద ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 158వ జయంతి సందర్భంగా డీవీఎన్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు స్వామి వివేకానంద జీవిత చరిత్ర, వారి బోధనలపై డిబేట్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి చేతులమీదుగా జ్ఞాపికలను అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపాల్ దయా మాధురి, సందీప్, జనీర్‌లు పాల్గొన్నారు.

పాడి రైతులకు సంక్రాంతి కానుక



అచ్యుతాపురం, రాంబిల్లి న్యూస్‌లీడర్ : రాంబిల్లి మండలం కృష్ణం పాలెం గ్రామంలో హెరిటేజ్ పాలు డైరీ పాడి రైతులకు సంక్రాంత్రి బోనస్ 2.20. లక్షల రూపాయలు పాడి రైతులుకు. హెరిటేజ్ డైరీ మేనేజర్ కూండ్రపు శేషు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతులకు సంక్రాంతికి వారి కళ్లల్లో ఆనందం చూడాలని హెరిటేజ్ డైరీ సంక్రాంతి కానుకగా అందించామని తెలిపారు. జిల్లాలో అన్ని డైరీ కంటే అధిక రేట్లు ఇస్తూ రైతులకు ఎల్లప్పుడూ అండగా హెరిటేజ్ డైరీ ఉంటుందని ఆయన తెలుపుతూ ఎటువంటి ప్రీమియం చెల్లించకుండా పాడిరైతులు ప్రమాదంలో చనిపోతే 2 లక్షల రూపాయలు అంగ వైకల్యం పొందిన వారికి 2 లక్షల రూపాయలు సహజ మరణానికి 25. వేల రూపాయలు పాడి రైతు పిల్లలకు 10.వ తరగతిలో 90/ శాతం మార్కులు వచ్చిన విద్యార్థులకు 2. వేల రూపాయలు ఉపకార వేతనం అందించారు పశువుల ఇన్సూరెన్స్ కి సబ్సిడీ హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో అందరికీ చేయూత ఇస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్లు పైడిరాజు సత్తిబాబు ఎల్ లక్ష్మి రైతులు పాల్గొన్నారు.

పెదగంట్యాడలో సంక్రాంతి సంబరాలు

కళాసీలకు వస్త్రాలు పంపిణి

గాజువాక, న్యూస్‌లీడర్:



కళాసీలకు దుస్తులు పంపిణీ చేస్తున్న చినఅప్పారావు

పెదగంట్యాడ వర్తక సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాలను గాజువాక వర్తక సంఘం అధ్యక్షుడు తిప్పల చినఅప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్తకులు, కళాసీలు కలిసి వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. భారతీయ సంస్కృ, సాంప్రదాయాలకు అద్దం పట్టే సంక్రాంతి సంబరాలను వర్తకులు ఘనంగా జరుపుకోవడం అభినందనీయమన్నారు. పెదగంట్యాడ వర్తక సంఘం అభివృద్ధికి తన వంతు సహకారం అందజేస్తానన్నారు. ఈ సందర్భంగా పలువురికి సంక్రాంతి కానుకులు అందజేశారు. అలాగే కళాసీలకు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పెదగంట్యాడ వర్తక సంఘం బాధ్యులు కులకూరి మంగరాజు, పోట్నూరి ఆనంద్, కొత్తా నవీణ్, వేదమాత శ్రీను, ఎన్ సత్యనారాయణ, నర్సింహామూర్తి తాతాజీ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

మాకవరపాలెం, న్యూస్‌లీడర్: బాల్యవివాహాలతో అనర్థాలు తప్పవని అవంతి కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారి రవితేజ అన్నారు. స్థానిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బాల్యవివాహాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల లోపు వివాహాలు చేస్తే వెంటనే అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. చిన్న వయస్సులో వివాహలు చేయడం వల్ల తీవ్ర అనర్థాలకు దారి తీస్తుందన్నారు. అలాగే బాలికల రక్షణ, వ్యక్తిగత శుభ్రత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ

నాతవరం, న్యూస్‌లీడర్: ప్రతీ వెయ్యి జనాభాకు ప్రభుత్వం ఒక ట్రై సైకిల్‌ను అందజేస్తుందని డిపిఒ వి.కృష్ణకుమారి తెలిపారు. నాతవరం విలేకరులతో ఆమె మాట్లాడుతూ జిల్లాలో 2400 ట్రై సైకిళ్లు పంపిణీ చేయవలసి ఉండగా ఇప్పటి వరకు 715 ట్రై సైకిళ్లు అందజేయడం జరిగిందని తెలిపారు. జనవరి 31 నాటికి పూర్తి స్థాయిలో ట్రైసైకిళ్లు అందజేయనున్నట్లు తెలిపారు. అలాగే జిల్లాలో 42 పంచాయతీలలో చెత్త నుంచి సంపద కేంద్రాలకు ఇప్పటి వరకు స్థల ఎంపిక జరగలేదన్నారు. జిల్లాలో 37 కోట్ల ఇంటి పన్నులు మార్చి 31 నాటికి వసూలు చేయాలనే లక్ష్యంగా నిర్ణయించామన్నారు. ఇప్పటి వరకు రూ.2కోట్లు వసూలు చేశామని తెలిపారు. జిల్లాలో గల పంచాయతీలకు 11లక్షల 50వేల డస్ట్‌బిన్‌లు అందజేయాల్సి ఉండగా 2లక్షల 40వేలు డస్ట్‌బిన్‌లు అందించాన్నారు.

దివ్యాంగులకు దుప్పట్ల పంపిణీ

రావికమతం, న్యూస్‌లీడర్

రావికమతం భవిత కేంద్రంలో లూయిస్ బ్రెయిలీ దినోత్సవం సందర్భంగా రావికమతం మండలానికి చెందిన ఆర్య వైశ్య సంఘం ప్రెసిడెంట్ బండారు రాజారావు, కామేశ్వరి దంపతులు భవిత కేంద్రంలోని 45 మంది దివ్యాంగ విద్యార్థులకు దుప్పట్లను, భోధనోపకరణ సామగ్రి నిమిత్తం వెయ్యి రూపాయలు నగదును విశాఖపట్నం జిల్లా సర్వ శిక్ష అభియాన్ సహిత విద్య సమన్వయకర్త ఎన్. శ్రీదేవి రావికమతం ఎస్సై సుధాకర్‌రావు చేతుల మీదుగా వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ్ణనాయుడు, ఏపీ మహిళా సమతా సొసైటీ సభ్యురాలు గౌరీ దివ్యాంగ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూతన వేతన ఒప్పందాన్ని సాధిద్దాం


విశాఖపట్నం, న్యూస్‌లీడర్: విశాఖ ఉక్కు కర్మాగార ఉద్యోగుల వేతన ఒప్పందం ముగిసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపడానికి సిద్ధంగా లేదని స్టీల్‌ప్లాంట్ ఎంప్లా యీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి ప్రసాద్ అన్నారు. ఈ నేపథ్యంలో జనవరి 8 9 తేదీల్లో



తలపెట్టిన దేశవ్యాప్త సమ్మును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తసమ్మెకు మద్దతుగా బీసీగేట్ వద్ద మానవహారం చేపట్టారు. అనంతరం జనరల్‌బాడీ సమావేశం ఎల్ఎంఎంఎం పార్క్‌లో నిర్వహించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ వేతన ఒప్పందం అమలుకు పరిశ్రమకు సామర్థ్యం, లాభ నిష్పత్తి తదితర అంశాలపై షరతులు తొలగించమని పలుమార్లు కోరినా చలనం లేదన్నారు. కేంద్రప్రభుత్వం దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా రెండురోజుల సమ్మెద్వారా తమ పోరాటాన్ని ఎక్కుపెట్టిందని చెప్పారు. ఇటువంటి విధానాలవల్ల నిత్యావసర వస్తువుల ధరలు అధికమయ్యాయని ఆవేదన చెందారు. ప్రతిఒక్కరు స్వచ్ఛందంగా సమ్మెలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జెఆయోద్యరామ్, వైటీ దాసు, స్టీల్‌అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు ఎన్ రామారావు, డి ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, జె సింహాచలం, జి బోసుబాబు, గంధం వెంకట్రావు, మురళీరాజు, వై మస్తనప్ప, గణపతిరెడ్డి, సురేష్‌బాబు, సిహెచ్ సన్యాసిరావు, డివి రమణారెడ్డి, కరణం సత్యారావు, రాములు నాయుడు, దొమ్మేటి అప్పారావు, ఎం పెంటయ్య, దేవిడ్, వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అధికసంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండ

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రాష్ట్ర డైరెక్టర్ చినతాతయ్యలు



మాట్లాడుతున్న రాష్ట్ర డైరెక్టర్ తాతయ్యలు


అనకాపల్లి టౌన్, న్యూస్‌లీడర్: రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతీ ఒక్కరు సద్వినియోగం చేసుకొని ప్రతి కుటుంబం నెలకు పదివేల రూపాయలు సంపాదించుకునే విధంగా తయారు కావాలని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ రాష్ట్ర డైరెక్టర్ చినతాతియ్యలు అన్నారు. భీమునిగుమ్మం వద్ద ఏడు, ఎనిమిది, తొమ్మిది, 11, 12, 13 వార్డులకు చెందిన జన్మభూమి సభలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రతీ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచేందుకు ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. ఎవరికి ఏమి అవసరం ఉందో వాటిని సమకూర్చడానికి ప్రభుత్వానికి ప్రయత్నిస్తుందన్నారు. పట్టణ పేదరిక, నిర్మూలన ద్వారా డ్వాక్రా మహిళలకు ఈ ఏడాది ఐదు వేల కోట్ల వడ్డీలేని రుణాలను ఇవ్వడం జరుగుతుందన్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కాకముందు ప్రతి డ్వాక్రా మహిళకు రుణమాఫీ చేస్తానని చెప్పడం జరిగిందని, ఆ హామీ మేరకు పదివేల రూపాయలను రాష్ట్ర వ్యాప్తంగా జమచేయడం జరిగిందన్నారు. అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణకు, తనకు 30ఏళ్లగా అవినాభావ సంబంధం ఉందని, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేసే ఎమ్మెల్యే పీలా అని రాష్ట్ర డైరెక్టర్ చినతాతియ్యలు కొనియాడారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ భీమునిగుమ్మంలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా వారం రోజులలో ఒక ఉచిత కుట్టు శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చే ఎన్నికలలో ఆశీర్వదించి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ సమావేశంలో గృహ నిర్మాణశాఖ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, జీవీఎంసీ జోనల్ కమిషనర్ రాము, డీఈ వేంకటేశ్వరరావు, టీపీఆర్వో రమేష్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీశ్వరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ కేకేవీఏ నారాయణరావు, టీడీపీ నాయకులు మళ్ల సురేంద్ర, డాక్టర్ విష్ణుమూర్తి, కొణతాల వెంకటరావు, బొలిశెట్టి శ్రీనివాసరావు, గుత్తా ప్రభాకర్‌చౌదరి, బోడి వెంకటరావు, సబ్బవరపు గణేష్, కాయల ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో బూత్ కమిటీలు శ్రమించాలి

గొలుగొండ, న్యూస్‌లీడర్:

2019 ఎన్నికల్లో వైసిపి గెలుపునకు బూత్ కమిటీలు శ్రమించాలని నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త పెట్ల ఉమాశంకరగణేష్ బూత్ కమిటీలకు పిలుపునిచ్చారు. మండలంలో పలు గ్రామాల్లో బూత్ కమిటీల అధ్యక్షులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో వైసిపి అధికారంలోకి రావాలంటే బూత్ కమిటీలు కీలకంగా పని చేయాలన్నారు. వైసిపి అమలు చేయబోయే నవరత్నాల పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుర్ల గిరిబాబు, లెక్కల సత్యనారాయణ, ధనిమిరెడ్డి నాగు, కిలపర్తి పెద్దిరాజు, మాకిరెడ్డి రామకృష్ణనాయుడు, లోవరాజు పాల్గొన్నారు.


అనకాపల్లి చేరుకున్న ఏపీఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ



ఏపీఎస్పీఎఫ్ ఇన్‌ఛార్జి కమాండెంట్‌ను సత్కరిస్తున్న రత్నాకర్

అనకాపల్లి, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో అనంతపురం నుండి శ్రీకాకుళం వరకు చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం అనకాపల్లి చేరుకుంది. ఈ మేరకు ర్యాలీ బృందానికి డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం విద్యార్థులనుద్దేశించి నిర్వహించిన సమావేశంలో ఎ.పి.యస్.పి.ఎఫ్ ఇన్‌ఛార్జ్ కమాండెంట్ బి.కె.యస్.రాజు మాట్లాడుతూ అందరూ విధిగా సైకిల్ వాడుతూ కాలుష్యరహిత పర్యావరణాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు. ప్రతి మనిషికి శారీరక వ్యాయామం ఎంతో అవసరమని ప్రస్తుత రోజుల్లో శారీరక వ్యాయామం లేకపోవడం వల్ల అనేక ఒత్తిళ్ళకు గురవుతూ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని, ముఖ్యంగా విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే వారనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునన్నారు. ర్యాలీలో పాల్గొన్న అధికారులకు రత్నాకర్ శాలువావేసి మెమోంటోలు అందజేసి సత్కరించారు. అనంతరం ర్యాలీ బృందంకు కళాశాల కరస్పాండెంట్ ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. అనంతరం కరస్పాండెంట్ దాడి రత్నాకర్ కళాశాలకు చెందిన 50 మంది విద్యార్థులు కొప్పాక వరకు ఎ.పి.యస్.పి.యఫ్ ర్యాలీ బృందంతో పాటు సైకిల్ తొక్కుతూ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సీహెచ్ నాగప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ కెయన్ ఈశ్వరరావు, ఎ.పి.యస్.పి.యఫ్ సిఐ వి.రాము, ఎస్సైలు మహేష్, రాంప్రకాష్‌రావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే



అచ్యుతాపురం, న్యూస్‌లీడర్: అచ్యుతాపురం మండల కేంద్రంలో శనివారం ఇరువాడ అచ్యుతాపురం భోగాపురం గ్రామంలో జన్మభూమి- మా ఊరు. కార్యక్రమం జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా విశాఖజిల్లా తేదేపా అధ్యక్షులు ఎలమంచిలి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరయ్యారు ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు దత్తత గ్రామం ఇరువాడ ఎంపీ నిధులతో నూరు శాతం అభివృద్ధిలో మండలంలో ఏకైక గ్రామంగా ఇరువాడ మొదటి స్థానంలో ఉండగా ఈ గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందించారు. ఈ సభను ఉద్దేశించి మాట్లాడుతూ పేద ప్రజల అందరి కళ్ళలో ఆనందం చూడాలని ఆరో విడత జన్మభూమి కార్యక్రమం ప్రజల కోసం వారి సమస్యలపై తెలుసుకొని ఈ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజలకు మేలు చేయాలని ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందరికీ అందే విధంగా ఉండాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే పంచకర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ఎంపీపీ రాజాన రమేష్ కుమార్ జడ్పిటిసి సభ్యులు జనపరెడ్డి శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు జనపరెడ్డి నర్సింగ్ రావు మాజీ తాజా సర్పంచ్ పిల్ల సతీష్ లాలం నాగేశ్వరరావు మండల ప్రత్యేక అధికారి మిల్టన్ ఎంపీడీవో బలరాముడు ఎమ్మార్వో కృష్ణమూర్తి ఇఓఆర్డి వాసుదేవరావు ఎ.ఓ. రంగాచారి ఆర్ఐలు సురేష్ రమణ పాల్గొన్నారు

జాతీయ స్థాయి పోటీలకు ఓంద్రు జోల విద్యార్థిని

సీతంపేట,న్యూస్‌లీడర్. సీతంపేట మండలం ఓంద్రు ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని జాతీయ స్థాయిపోటీలకు ఎంపికైంది .గత నెల డిసెంబర్ 26 నుంచి 29 వరకు అనంతపురం జిల్లాలో జరిగిన అండర్ 14 రాష్ట్రస్థాయి హాకీపోటీల్లో బిడ్డికదీపిక పాల్గొని జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైంది .జనవరి 10 నుండి 14 తేదీల్లో హర్యానా లో జరిగే అండర్-14 జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటుంది .ఈ.సందర్భంగా ఐటీడీ ఏపీఓను కలిసి ఆశీస్సులు తీసుకున్నారు .బిడికదీపిక జాతీయ స్థాయి పోటీలకు పాల్గొనేందుకు అయ్యే ఖర్చంతాఐటిడిఏ భరిస్తుంది అని ఆయన తెలిపారు.

తడి-పొడిగా చెత్త సేకరణపై విస్తృత ప్రచారం



ప్రచారంలో పాల్గొన్న కళాబృందాల

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ ప్రతి రోజు ప్రతి ఇంటి నుండి జీవీఎంసీ పారిశుధ్య సిబ్బంది చెత్తను తడి-పొడిగా చెత్తను వేరుచసి పారిశుధ్య సిబ్బందికి ఇవ్వమని జీవీఎంసీ వార్డుల్లో కళాబృందాల ద్వారా విస్తృత ప్రచారం చేసారు. సేకరించిన తడి చెత్తను సేంద్రియ ఎరువుగా తయారు ప్రక్రియ నిర్వహిస్తూ పొడి చెత్తను పునర్వినియోగించే విధంగా చర్యలు ప్రణాళికలు చేపట్టిందని , డంపింగ్ సైట్ శానిటరీ ల్యాండ్ ఫిల్ లేదా ప్రోసెసింగ్ కేంద్రానికా ఎరువుగా తయారు చేస్తునే, రీసైకిల్ చేయడానికి అనువుగాగల పొడి చెత్త నుండి పేపర్, ప్లాస్టిక్,మెటల్, గ్లాస్ తదితరాలను తిరిగి ఉపయోగించడం జరుగుతుంది. మిగిలిన పొడి చెత్తను భూమి లోనికి పంపిస్తారు. జివియంసి పరిధిలో 4500 సీట్లు కలిగిన అత్యాధునిక సదుపాయాలు కలిగిన 330 ప్రజా ,సామాజిక మరుగుదొడ్లు నిర్మించి, వాటిని పొరుగు సేవల ఏజెన్సీల ద్వారా ప్రతి రోజు ఉదయం 4 గంటల నుండి రాత్రి 10 గంటలవరకు తెరచి ఉంచి, ఎప్పటికప్పుడ పరిశుభ్ర పరుస్తూ ప్రజలందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకొంటుందన్నా రు.జివియంసి కల్పిస్తున్న పౌరసేవలు, సదుపాయాలను వివరిస్తు మెకా నికల్ ఎస్ఈ రాయలబాబు, కళాబృందాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

34వ వార్డులలో ప్రశాంతంగా ముగిసిన జన్మభూమి



ప్రతిజ్ఞ చేసిస్తున్న ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజు

విశాఖపట్నం,న్యూస్‌లీడం 34వ వార్డులలో జరిగిన 6 వ విడత జన్మభూమి మన ఊరు కార్యక్ర మానికి 37వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గంకల అప్పారావు, ఎంబీసీ ఛైర్మెన్ కాకి గోవిందరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన జన్మభూకి కార్యక్రమానికి ఉత్తర నియోజక వర్గం బీజేపీ ఎమ్మెల్యే పెనుమత్స విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిధులు గా హాజ రయ్యారు .ఈకార్యక్రమంలో గంకల అప్పారావు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు చంద్రన్న బీమా ,చంద్రన్న పెళ్లి కనుక ,నిరుద్యోగ భృతి , సంక్షే మ పథకాలు, అంగన్వాడీ ల ద్వారా పిల్లలకు ,గర్బిణులకు పోష్టికాహారం పంపిణీ ,పుట్టిన బిడ్డలకు చంద్రన్న కిట్లు ,విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు ఇలా 114 సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టిన ఏకైక ప్రభుత్వం మన తెలుగుదేశం ప్రభుత్వం అని ఆయనగుర్తుచేసారు. రాష్ట్రం లోటు బడ్జట్‌లో వున్నా అభివృద్ధి పథంలో రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషిచేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రిగా తిరిగి నారాచంద్రబాబు నాయుడు అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో భారీమెజారిటీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టీడీపీ వార్డు సభ్యులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జన్మభూమిలో సమస్యలపై అధికారులను నిలదీసిన ప్రజలు



తాటిపర్తిలో జన్మభూమి గ్రామ సభలో సమస్యలుపై నిలదీస్తున్న ప్రజలు

కోటబొమ్మాళి, న్యూస్‌లీడర్ : ఆరో విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా జరిగిన గ్రామ సభల్లో ప్రజలు సమస్యలుపై సంబందిత అధికారులను నిలదీశారు. మండలంలో గల తాటిపర్తి, జర్జంగి, దుప్పిలపా డు, నీలంపేట పంచాయతీల్లో జరిగిన గ్రామ సభల్లో పించన్లు తిత్లీ తుఫాను నష్టపరిహారం, రేషన్ కార్డులు,ఉపాధిహామీ పనుల బిల్లులకు సంబందించి అధికారులకు నిలదీశారు. అయితే సంబందిత అధికారులు ప్రతి సమస్య పరిష్కరించేందుకు ప్రభుత్వం అన్ని శాఖలను ఒకే చోట చేర్చి జన్మభూమి -మా ఊరు గ్రామ సభలను నిర్వహిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని మండల అద్యక్షుడు తర్ర రామక్రిష్ణ కోరారు. తిత్లీ తుఫానుకు సంబందించి నష్టపరిహారం చెల్లింపులో కొద్ది పాటి తప్పులు దొర్లాయని, ప్రస్తుతం వాటిని సరిచేసి పరిహారం బ్యాంకు ఖాతాల్లో రెండురోజుల క్రితం నుంచి జమచేస్తున్నామని ఎంపీపీ తర్ర రామాక్రిష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ వెలమల విజయలక్ష్మి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమాధికారి కె. శ్రీదేవి, తహశీల్దార్ వాన శివబ్రహ్మానందం, ఎంపీడీఓ ఎం. రేణుక, వ్యవసాయాధికారి ఎన్. శ్రీనివాసరావు, ఉపాధిహామీ ఏపీఓ జి. హరిప్రసాద్, విద్యుత్‌శాఖ ఏఈ ఎం. చంద్రశేఖర్, ఎంపీటీసీ వెలమల కామేశ్వరరావు, ఎంఈఓ టి. నారాయణరావు, మెండ భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం ఏఎస్పీగా సుమిత్

పార్వతీపురం,న్యూస్‌లీడర్:పార్వతీపురం సబ్ డివిజనల్ పోలీసు అధికారిగా ఐపీఎస్ అధికారి గరుడ్ సుమిత్ సునీల్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఇటీవల ఇక్కడ ఏఎస్పీగా గ్రేహౌండ్స్‌లో అసల్టు కమాండరుగా ఉన్న సతీష్‌కుమార్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసిన విషయం విదితమే. అప్పట్లోనే ఈ నియామకపు ఉత్తర్వుల్లో మార్పులు చోటు చేసుకుంటాయని పోలీసుశాఖలో ప్రచారం జరిగింది. ప్రస్తుతం సుమిత్ జిల్లాలోనే మావోయిస్టు కార్యకలాపాల అదుపునకు సంబంధించి ప్రత్యేక విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారికి అనుబంధంగా పనిచేసున్నారు. అందువల్ల ఆయనను పార్వతీపురంలోనే ఏఎస్పీగా నియమిస్తారని పోలీసు అధికారులు భావించారు. కానీ అందుకు భిన్నంగా సుమిత్‌ను చింతపల్లి ఏఎస్పీగా నియమిస్తూ గతంలో ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇప్పుడు ఆ ఉత్తర్వులను సవరించారు. చింతపల్లికి బదులుగా పార్వతీపురం ఏఎస్పీగానే ఆయన విధులు నిర్వహించేందుకు అనువుగా ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రస్తుతం ఆయన జిల్లాలో ఉండడం వల్ల విధుల్లో చేరడం లాంఛనమేనని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. దీంతో నెలరోజులుగా ఖాళీగా ఉన్న పార్వతీపురం సబ్‌డివిజనల్ పోలీసు అధికారి స్థానం భర్తీ అయినట్లయ్యింది.

జూడో ఛాంపియన్‌షిప్ పోటీలు ప్రారంభం

విశాఖపట్నం,న్యూస్‌లీడర్ విశాఖ నగరంలో నాలుగు రోజుల పాటు జరిగే జాతీయ జూడో ఛాంఫియన్‌షిప్ పోటీలను రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలిసారిగా జాతీయ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలను విశాఖ నగరంలో నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు. దేశంలోని 29 రాష్ట్రాల నుండి 850 మంది క్రీడాకారులతో కూడిన 39 టీమ్‌లు ఈ పోటీలో పాల్గొంటున్నాయన్నారు. ఈ పోటీల్లో మంచి ప్రతిభ కనబర్చిన క్రీడా కారులను మార్చి 30 నుండి ఏప్రిల్ 14 వరకూ గోవాలో జరిగే జాతీయ జూడో ఛాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికచేస్తారన్నారు. ప్రతిభావంతులై క్రీడాకారులకు మంచి శిక్షణ నిచ్చి 2020 లో టోక్యోలో జరిగే ఒలింపిక్స్‌కు పంపడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో క్రీడలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత నిస్తూ కోట్లాది రూపాయలు వెచ్చినట్లు మంత్రి తెలిపారు. క్రీడలకు బడ్జెట్‌లో కూడా పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం జరుగుచున్నదన్నారు. పి.పి.పి.మోడ్‌లో క్రీడా ప్రాంగణాలను పెద్ద ఎత్తున అభివృద్ధి పరుస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో క్రీడలు, మౌలిక వసతుల అభివృద్ధికై పలు చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. జాతీయ స్థాయి పలు రకాల క్రీడా పోటీలను విశాఖలో నిర్వహించడం జరుగుచున్నదన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంపొందించేందుకు అన్ని పాఠశాలల్లో క్రీడల పోటీలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ద్రోణా చార్యాఅవార్డు గ్రహీత జీవన్ శర్మను, అర్జున్ అవార్డు గ్రహీతలు పూనమ్ చోప్రా, అక్రంషా, తొంబిదేవ్‌లను ఈ సందర్భంగా మంత్రి సన్మానించారు. శాప్ వైస్‌ఛైర్మన్ , మేనేజింగ్ డైరెక్టర్ శేషగిరిబాబు, జిఎస్టి అండ్ కష్టమ్స్ కమిషనర్ మంగబాబు, జూడో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సెక్రటరీ మన్మోహన్ జస్వాల్, జాయింట్ సెక్రటరీ వెంకట నామిశెట్టి, టెక్నికల్ ఛైర్మన్ మనోహర్ బంగేరా, కోశాధికారి బి.కైలాస్ యాదవ్, ట్రైబల్ స్టోర్సు ఆఫీసర్ దేవానంద్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి జూన్ గ్యాలియట్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

నిరసనల మధ్య జన్మభూమి సభలు

లక్కవరపుకోట, న్యూస్‌లీడర్: మండలంలో జన్మభూమి మా ఊరు గ్రామసభలు శుక్రవారం నిరసనలు మధ్య జరిగాయి. రెల్లిగైరమ్మపేట, కల్లేపల్లి, కిత్తన్నపేట గ్రామాల్లో గ్రామసభలు జరిగాయి. రెల్లిగైరమ్మపేట గ్రామంలో వైసీపి నాయకులుపి.కృష్ణమ్మదొర, జరిగిన ఐదు జన్మభూమి గ్రామసభల్లో ఇచ్చిన ధరఖాస్తులకు మోక్షం లేదని ఆరోపించారు. కొత్తగా ఈ రోజు సభ జరపడం ఎందుకని అధికారులను నిలదీసారు. కిత్తన్నపేట గ్రామంలో మాజీ సర్పంచ్ దుక్క రమణమ్మ మాట్లాడుతూ అధికార పార్టీ వారికి సంక్షేమ పథకాలు వర్తింపజేసి, ప్రతిపక్షం వారిని విమర్శిస్తున్నారన్నారు. తాహసీల్దార్ రాములమ్మ, ఉపతాహసీల్దార్ ఇందిర, ఇఓపిఆర్‌డి సాల్మన్‌రాజు, మల్లికాంభ పర్యవేక్షణలో గ్రామసభలుజరిగాయి.

ప్రభుత్వపథకాలు సద్వినియోగం చేసుకోవాలి

48,49 వార్డుల గ్రామసభల్లో సోమేష్, కొరిబిల్లి రాము



మల్కాపురం,న్యూస్‌లీడర్ జీవీఎంసి 49వ వార్డు జాలరివీధిలో శుక్రవారం వార్డు అధ్యక్షుడు మజ్జి సోమేశ్ అధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు ఈ సందర్బంగా సోమేశ్ మట్లాడుతూ రాష్టంలో తెలుగుదేశం ప్రభుత్వం ప్రజలకు అవసరమైన వసతులు సమస్యలు పరిష్కరించడానికి చేపడుతున్న కార్యక్రమం జన్మభూమి అన్నారు ప్రజలు అధికారుల వద్దకు వెళ్లకుండా అధికారులే ప్రజల వద్ద కు వచ్చి నేరుగా అర్జీలు తీసుకోవడం అర్జీలు పరిష్కరించడం జన్మభూమి లక్ష్యం అని ప్రతి ఒక్కరు జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలి అని సూచంచారు ఈ



కార్యక్రమం లో రాష్ట్ర టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి నీలపు జోజిబాబు జిల్లా టిడిపి కార్యదర్శి కాకి పొలిరెడ్డి 49వ వార్డు మహిళా అధ్యక్షురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి వార్డు యూ సిడి సిఓ కొండమ్మ వార్డు జీవీఎంసి బిల్ కలెక్టర్ నాగేశ్వరరావు డ్వాక్రా మహిళలు ఆర్పీ లు సాదికార మిత్రా సభ్యులు పాల్గున్నారు

జనత కాలనీలో

48వ వార్డు జనత కాలనీ లో కాలనీ 6 విడత గ్రామసభ 48వ వార్డు అధ్యక్షుడు కొరిబిల్లి రాము అధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు గ్రామసభలో వార్డు అధ్యక్షుడు మట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ప్రజలకు జరుగుతున్న పలు అబివృద్ది సంక్షేమ పథకాలు అమలు తీరును సమీక్షించుకొనేందుకే జన్మ భూమి మా ఊరు కార్యక్రమం అని అన్నారు ఈ కార్యక్రమం నకు 48 వార్డు టిడిపి కార్యదర్శి జి జయశంకర్ జన్మభూమి కమిటీ వార్డు యూ సిడి సి ఓ శ్రీనివాసరావు శానిటరీ ఇనస్పెక్టర్ శ్రీనివాసరావు బిల్ కలెక్టరు శ్రీనివాసరావు పాల్గొన్నారు

బాలికల దాడులపై హైకోర్టు మహిళా న్యాయమూర్తితో విచారణ జరిపించాలి

చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం డిమాండ్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్ : చిత్తూరుజిల్లా పీలేరు మండలం భూమక్క వారిపల్లెలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ముక్కుపచ్చలారని చిన్నారి విద్యార్థినులపై లైంగికదాడికి పాల్పడి వారి జీవితాలను బుగ్గిపాల్జేసిన వ్యక్తిని తక్షణమే ప్రభుత్వం ఉరితీయడమే కాకుండా ఇటీవల బాలలపై జరుగుతున్న వివిధ వికృత దాడులపై రాష్ట్రప్రభుత్వం హైకోర్టు మహిళా న్యాయమూర్తితో తక్షణమే విచారణ జరిపించాలని చైల్డ్‌రైట్స్‌ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారం డిమాండ్‌చేశారు. బాలలపై జరిగిన ఈదుర్ఘటనపై స్పందించిన ఛైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం చిత్తూరు జిల్లాకమిటి శుక్రవారం అక్కడి బాలలతో మాట్లాడగా పాఠశాల చుట్టుప్రక్కల గ్రామాల యువకులను, పాఠశాల నిర్వహణ సమయంలో కొంతమంది యువకులను పాఠశాలకు రప్పించుకొంటూ అసాంఘిక కార్యక్ర మాలు, ఎన్నో నెలలుగా నడుపుతున్న ఉపాధ్యాయుడు ప్రతాప్‌కుమార్‌పై ఇప్పటి వరకు ప్రభుత్వం చర్యలు చేపట్టకపోవడం బాలలహక్కులకు విఘాత మన్న విషయాన్నిఅక్కడి బాలలు స్వయానా ఫోరం సభ్యులతో చెప్పారన్నారు. ఈ ఉపాధ్యాయునిపై తక్షణమే ఫోక్స్ చట్టం- 2012ని అనుసరించి వివిధ సెక్షన్లకింద నాన్‌బెయిల్‌బుల్ అరెస్ట్‌ను అమలుచేయాలని, ఈ కేసును తక్షణమే ఫాస్ట్‌ట్రాక్ కోర్టుకు బదిలీచేసి మాలల సాక్ష్యాలు బలంగాను ఆధా రులున్నటువంటి ఇటువంటి కేసుల విచార ణను హైకోర్టు మహిళా న్యాయమూర్తితో విచారణ జరింపించి బాలల హక్కు లు కాపాడాలన్నారు. అలాగే ఈ సంఘటన వివరాలను, పూర్తిగా సేకరించిన చిత్తూరు సీఆర్‌పీఎఫ్ సభ్యులనివేదికను, రాష్ట్రగవర్నర్, ముఖ్యమంత్రి, పోలీస్,డిజిపి, రాష్ట్ర హైకోర్టు ప్రధా న్యాయమూర్తుల దృష్టికి తీసుకెళ తామన్నారు.


జిల్లా వ్యాప్తంగా 64 పరీక్ష కేంద్రాల్లో కానిస్టేబుల్ పరీక్ష

ఒక్క నిమిషం ఆలస్యమైనా అనుమతించేదు : ఎస్పీ

విజయనగరం, న్యూస్‌లీడర్: ఆంధ్రప్రదేశ్ కానిస్టేబుల్(సివిల్, ఎఆర్,ఎపి ఎస్‌పి,వార్డెన్స్, ఫైర్‌మెన్) ప్రిలిమినరీ రాత పరీక్ష ఈనెల 6వతేదీ ఆదివారం జిల్లావ్యాప్తంగా 64 పరీక్ష కేంద్రాల్లో ఉదయం పదిగంటనుండి మధ్యాహ్నం ఒంటిగంటవరకూ జరుగుతుందని జిల్లా ఎస్పీ పాలరాజు తెలిపారు. ఈ ప్రిలిమినరీ పరీక్షకు హజరయ్యే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి ఒక్క నిమిషం ఆలస్యమయినా అనుమతించేది లేదని,అభ్యర్థులంతా పరీక్ష సమయా నికంటే ముందుగానే కేంద్రాలకు హాజరు కావాలని సూచించారు.నిబంధనలు పాటించి పరీక్షకు హాజరు కావాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు ఏ ఒక్కటి కేంద్రానికి తీసుకురాకూడదన్నారు. విజయనగరం పట్టణంలో 18 కేంద్రాలు, డెంకాడ 4, భోగాపురం 2,భీమిలో 3,బొండపల్లి,గరివిడిలో ఒక్కో కేంద్రంలో పరీక్ష నిర్వహించనున్నారు.బొబ్బిలిలో 20కేంద్రాల్లో, పార్వతీపురంలో 6,బలిజి పేటలో 2,సాలూరు రామభద్రపురంలో 6 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరగ నున్నట్లు తెలిపారు.

సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి : ఎమ్మెల్యే గణబాబు

మల్కాపురం,న్యూస్‌లీడర్ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే జన్మభూమి కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని పశ్చిమ నియోజక వర్గ ఎమ్మెల్యే పి గణబాబు అన్నారు 45వ వార్డు కాకరలోవలో 6 విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్బంగా గణబాబు మట్లాడుతూ సామాన్యుడు కష్టా లు సమస్యలు తెలుసుకునేం దుకు ప్రతి సంవత్సరం రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జన్మభూమి కార్యక్రమం ప్రారం బించారు అని అన్నారు గడిచిన నాలుగేళ్లలో ఇళ్లు లేని ప్రతి పేద కుటుం బానికి సొంతింటి కల నెరవేర్చెందుకు అచ్చి నాయుడు లోవలో బారి ఎత్తున గృహ నిర్మాణాలు చేపడుతున్నది అని అంగవ్వాడి కేంద్రాలలో గర్భిణీల నుండి బాలికల వరకు పోష్టకాహారాన్ని అందిస్తున్నట్లు వెల్లడించారు అంతే కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న బాలికలకు సైకిళ్ల అందజేసి వారంతా సకాలంలో స్కూలు తరగతులకు హాజరు అయే విదంగా చర్యలు చేపెట్టడం జరిగింది అదేవిధంగా ప్రతి పేదవాడికి చంద్రన్న బీమా ముఖ్యమంత్రి సహయ నిధి పింఛన్లు 200 నుండి 1000 పెంచడం నిరుద్యోగ భోరోసా ఆదరణ వంటి ప్రజా సంక్షేమ పథకాలుప్రవేశ పెట్టిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదే అని అన్నారు ఈ కార్యక్ర మంలో వార్డు అధ్యక్షుడు



పిల్లాఅచ్చారావు జోన్ 4 కమిషనర్ అర్ రమణమూర్తి తహసీల్దార్ నమ్మిరాజారావు నోడల్ ఆఫీసర్ మనోహర్ ఏపిడి గౌరీశంకర్ సివిల్ సప్లెయి ఏఎస్ఓ వెంకటరమణ జీవీఎంసి అదికా రులు ఏడుకొండలు చిరంజీవి ఉషారాణి మహేష్ గుప్త మల్కపురంపోలీస్ స్టేషన్ సీఐ కేశవరావు జన్మభూమి కమిటీ అర్ అర్ రాజు సాధికారి మిత్ర సభ్యులు అర్పిలు డ్వాక్రా మహిళలు టిడిపినాయకులు సానికులు అధిక పాల్గొన్నారు

ఊర్లకు వెళ్లేవారు అప్రమత్తంగా వుండాలి



ఆరిలోవ, న్యూస్‌లీడర్ : రానున్న సంక్రాతికి ఊరు వెళ్ళే వారు దొంగ తనాలకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా వుండాలని ఆరిలోవ నేర విభాగం ఎస్ఐ విజయకుమార్ కోరారు. ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతు ఊరు వెళ్ళేవారు ఇరుగు పొరుగు వారిని అప్ర మత్తం చేయాలన్నారు.కోరిన వారికి తమ వద్ద వున్న ఈ కెమెరాలను ఇంటి వద్ద అమరుస్తామన్నారు. ఇంటికి నాసిరకం కాకుండా మంచి కప్పతాళాలు వుపయోగించాలన్నారు.సంక్రాతి రోజుల్లో రాత్రి వేళ పెట్రొలింగ్ ఎక్కువ నిర్యహిస్తామన్నారు.గత రెండేళ్ళతో పోలిస్తే ఈ స్టేషన్ పరిధిలో నేరాలు తగ్గుముఖం పట్టాయని విజయకుమార్ తెలిపారు.



రాష్ట్ర విభజన హామీలు,ప్రత్యేకహెూదా,రైల్వే జోన్ అమలు కోసం, కేంద్రం నిరంకుశ వైఖరికి నిరసనగా పోరాటం చేస్తున్న మాజీ కేంద్ర మాజీమంత్రి ,విజయనగరం పార్లమెంటు సభ్యులు పూసపాటి అశోక్ గజపతిరాజు సత్కరించిన రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి సభ్యులు , ఉత్తరాంధ్ర నాయకత్వ శిక్షణా శిబిరం డైరెక్టర్ కలిశెట్టి అప్పలనా యుడు.

- న్యూస్‌లీడర్ విజయనగరం.

సీనియర్ జర్నలిస్టు మోషేరావు కన్నుమూత



కాకినాడః మూడు దశాబ్దాల పైచిలుకు తెలుగు పత్రికారంగానికి నిరుపమానమైన సేవలందించిన సీనియర్ జర్నలిస్టు, సామాజిక సేవా ఉద్యమ కారుడు,రాజకీయ విశ్లేషకుడు, అన్నమరం (తూ.గో.జిల్లా) మాజీ ఉప సర్పంచ్ సరమర్ల మోషే రావు (49) శుక్రవారం రాత్రి కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆస్పత్రి (జీజీహెచ్)లో తుది శ్వాస విడిచారు. ఆయనకు భార్య పద్మ, కుమా రుడు సత్యవెంకటేష్ (సివిల్ సర్వీసెస్ ప్రిలిమ్స్ పాసై మెయిన్‌కు సిద్ధపడుతున్నాడు), కుమార్తె సుప్రజ, మనుమలు ఉన్నారు. 1988 నుంచి ఉదయం, ఆంధ్రభూమి, ప్రజాశక్తి వంటి దినపత్రికలతోపాటు, ధింసా మాసపత్రికకు వ్యాసాలు, వివిధ పత్రికల్లో రాజకీయ విశ్లేషణలురాయడంలో గత మూడు దశాబ్ధాలుగా మోషేరావు తెలుగు పత్రికారంగాని కినిరు పమా నమైన సేవలందించారు. 1990వ దశకంలో ఇన్వెస్టిగేటివ్ జర్నలి జంలో ఆయన రచనా శైలి, ధైర్య సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని తూర్పు గోదా వరి జిల్లాలో చాలా మంది పత్రికారంగంలోకి అడుగుపెట్టి వివిధ హెూదాల్లో స్థిరపడ్డారు. గత కొంత కాలంగా ఆయన తీవ్రమైన లివర్‌సిరోసిస్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతు మరణించారు.

నాటుసారా,మద్యం సీసాలు ధ్వంసం

పాచిపెంట,న్యూస్‌లీడర్: ఎక్సైజ్ శాఖ మరియు పాచిపెంట పోలీసు శాఖల సంయుక్తంగా నిర్వహించిన వేరు వేరు దాడులలో నాటు సారా మరియు మద్యం సీసాలును స్వాధీనం చేసుకున్నారు. మండలంలోని అక్రమంగా అమ్మకాలు జరుపుతున్న బెల్టుషాపులు, నాటు సారా తయారీ కేంద్రాలపై దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 21 లీటర్లు నాటు సారా, 8కేసులు 251 మద్యం సీసాలును పార్వతీపురం ఎక్సైజ్ సూపరెడెంట్ ఇన్స్పెక్టర్ ఎస్. విజయ కుమార్, పాచిపెంట ఎస్సై. ఏ. సన్యాసినాయుడు గ్రామ పెద్దలు సమక్షంలో స్థానిక పోలీసు స్టేషన్ ఆవరణలో వాటిని ధ్వంసం చేశారు. మండలంలోని ఎక్కడైనా బెల్టుషాపులు మరియు నాటు సారా అక్రమంగా అమ్మకాలు నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. విఆర్వో శ్రీనివాసరావు,కోటికి పెంట గ్రామ పెద్ద మతల బలరాం లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కాలనీలో వైకాపా నేతల పర్యటన

బొబ్బిలి, న్యూస్‌లీడర్: ఇందిరమ్మ కాలనీలో సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త శంబంగి వెంకట చినఅప్పల నాయుడు అన్నారు. ఇందిరమ్మ కాలనీలో గడప గడపకువైకాపా కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి నవరత్నాల ప్రాధాన్యతను వివరించారు. వైకాపా అధికారంలోకి వస్తే కాలనీలో సమస్యలు వెనువెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసకుంటామన్నారు. పురపాలక మాజీ అధ్యక్షులు ఇంటి గోపాలరావు, పట్టణ అధ్యక్షులుకృష్ణమూర్తి తదిరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వేడుకగా పూలంగి సేవ

మెంటాడ, న్యూస్‌లీడర్: మెంటాడలోని శ్రీకళ్యాణ వెంకటేశ్వర ఆలయంలో పూలంగి సేవ వేడుకగా నిర్వహించారు. ధనుర్మాసఉత్సవాల్లో భాగంగా ఆలయ అర్చకులు పీసపాటి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అదిక సంఖ్యలో పాల్గొన్నారు

కరవు మండలంగా ప్రకటిస్తే సరిపోతుందా ?

శృంగవరపుకోట,న్యూస్‌లీడర్: ఎస్.కోటను కరవు మండలంగా ప్రకటిస్తే సరిపోతుందా అని పెదఖండేపల్లి జన్మభూమి సదస్సులో పలువురు ప్రజలు అధికారులను నిలదీసారు. జన్మభూమి మాఊరు కార్యక్రమాల్లో అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మధ్య చిన్నపాటి వాగ్వాదాలు జరిగినప్పటికీ ప్రశాంతంగా ముగిసాయి. పెదఖండేపల్లి మాజీ ఎంపీటీసి సభ్యులు దొడ్డ నారాయణ, శ్రీనివాసరావు, మరికొంత మంది రైతులు వ్యవసాయాధికారి ప్రగతి వివరిస్తున్న సమయంలో అడ్డుకున్నారు. ఈ కార్యక్ర మాల్లో కొత్త వలస సబ్ డివిజన్ వ్యవసాయ సంచాలకులు మహారాజన్, తాజా మాజీ సర్పంచ్‌లు యాళ్ల రమణ,తదితరులు పాల్గొన్నారు..


ఉచిత గ్యాస్ కనెక్షన్‌కు దరఖాస్తు చేసుకోండి

నెల్లిమర్ల,న్యూస్‌లీడర్: రేషన్ కార్డు లేని వారు కొత్త రేషన్ కార్డుకు ధరఖాస్తు చేసుకోవాలని పౌరసరఫరాల శాఖ తాహసీల్దార్ వివిఆర్. జగన్నాధరావు అన్నారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ,రేషన్ కార్డుల జారీ విషయంలో ప్రజలు అవగాహన రాహిత్యంతో పడుతున్న బాధలను తొలగించడానికి ప్రభుత్వం రేషన్‌కార్డుల ధరఖాస్తు విధానాన్ని సులభతరం చేసిందన్నారు. ఇప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పద్దతి ప్రకారంగా రేషన్ కార్డు కావలసిన వారు ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ 1100కు కాల్ చేసి రేషన్ కార్డుకు ధరఖాస్తుకు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ పద్దతిలో ధరఖాస్తు చేసుకునేవారు తప్పకుండా ప్రజా సాధికారసర్వే చేయించుకోవాలన్నారు. ఈ సర్వేలో ఉమ్మడి కుటుంబంలో కాకుండా కేవలం బార్య, భర్తలు పిల్లలు మాత్రమే కలిగి ఉండాలని చెప్పారు. ఈ విధంగా ధరఖాస్తు చేసుకున్న ఆర్జీని ఆర్‌టిజిఎస్ వారు ప్రజా సాధికార సర్వేతో సరిపోల్చి చూస్తారన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారు అల్పాదాయ వర్గానికి చెందిన వారై ఉండి, వేరే కార్డుల్లో పేర్లులేని వారైతే తప్పకుండా కార్డు మంజూరవుతుందని తెలిపారు.

లీడర్ సంచలన వార్తా పత్రిక

ఆదివారం 6-1-2019

6న 'సృజన' కూచిపూడి రంగప్రవేశం



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: యువ కూచిపూడి నాట్య కళాకారిణి, గాయిత్రి విద్యాపరిషత్ ఇంజ నీరింగ్ కళాశాలలో బి. టెక్ కెమికల్ ఇంజనీ రింగ్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని సృజన కలకోట కూచిపూడి రంగ ప్రవేశం ఆదివారం సాయం త్రం కళాభారతి ఆడిటోరియంలో జరుగ నుంది.ఆంధ్రప్రదేశ్‌లో యునె స్కో వారి అంతర్జాతీయ నాట్య మండలి సభ్యత్వం, ఐఎస్ఓ 9001- 2008 యోగ్యతాపత్రం కలిగిన ఏకైక సంస్థ నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ వ్యవస్థాపక ప్రిన్స్‌పాల్, ప్రముఖ నృత్యపరికల్పనా నిపుణురాలు కేవీ లక్ష్మి శుష్రూషలో గత 15 ఏళ్లుగా క్రమం తప్పకుండా కూచిపూడి నాట్య విద్యనభ్యసిస్తు న్నారు. ఇంటర్నేషనల్ డ్యాన్స్ కాంగ్రెస్ ఎక్స్‌లెన్సీ అవార్డు గ్రహీత, ద డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాస పత్రిక ముఖ్య సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ (గౌడ్) నిర్ధేశకత్వంలో జరిగే ఈ రంగ ప్రవేశం ఉత్సవానికి భారతీయ శాస్త్రీ య నృత్య నైపు ణ్యాలకు తలమా నికంగా నిలిచే మోహినీయాట్టం నిష్ణా తులు డాక్టర్ కనక్ రేలే, శిఖరా యమాన కూచిపూడి నాట్య ద్వయం 'పద్మభూ షణ్' డాక్టర్ రాజా రెడ్డి, రాధా రెడ్డి హాజరవుతారు. ఐదో ఏట నుంచే నాట్య శిక్షణ పొందడం ఆరంభించిన సృజన చెంచు లక్ష్మీ నృసింహ కల్యాణం, భగీరథ విలా సం, యశోద కృష్ణ వంటి సుప్ర సిద్ధ కూచిపూడి నృత్య నాటకాల్లో ముఖ్యభూమికలు పోషించారు. నాట్య కృతిక, నాట్య తరంగ్ బాల, నాట్య మంజరి, నృత్య ఉపాసక వంటి అవార్డులు సొంత చేసుకున్న సృజన రంగ ప్రవేశ మహోత్స వానికి కళా సాహితీ సాంస్కృతిక రంగ ప్రియు లంతా తరలి వచ్చి తమ గారాల పట్టి సృజనకు ఆశీస్సులు అందజేయాల్సిం దిగా ఆమె తల్లిదండ్రులు కలకోట అశోక్ రెడ్డి, అరుణ దంపతులు కోరారు.

ఈ ప్రశ్నలు ప్రతి ఒక్కరూ ప్రధానిని అడగండి

రఫేల్ ఒప్పందంపై రాహుల్ మరోసారి ధ్వజం



ఢిల్లీ: రఫేల్ ఒప్పందంపై తాను అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం సమాధానం చెప్పట్లేదని, మీరు కూడా ఈ ప్రశ్నలను అడగండి అని కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ దేశ ప్రజలను కోరారు. రఫేల్ వివా దంపై లోక్సభలో నిన్న వాడీవేడీ చర్చ జరి గిన విషయం తెలిసిందే. కేంద్ర రక్షణమంత్రి నిర్మలా సీతారామన్ రఫేల్పై సుదీర్ఘ ప్రసం గం చేస్తూ.. కాంగ్రెస్పై విమర్శల వర్షం కురి పించారు. నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలపై నేడు మరోసారి స్పందించిన రాహుల్.. ట్విటర్ వేదికగా కేంద్రాన్ని దుయ్యబట్టారు.

'రక్షణమంత్రి పార్లమెంట్లో 2 గంటల పాటు ప్రసంగించారు, కానీ నేను అడిగిన రెండు సులువైన ప్రశ్నలకు మాత్రం ఆమె సమాధానం చెప్పలేకపోయారు. ఇప్పుడు ఈ ప్రశ్నలకు ప్రతి ఒక్క భారతీయుడు.. ప్రధాని మోదీ, ఆయన మంత్రులను అడగాలి' అని రాహుల్ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా పార్ల మెంట్లో రాహుల్ అడిగిన ప్రశ్నలకు సంబం ధించిన ఓ వీడియోను కూడా షేర్ చేశారు.

రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు వ్యహారంపై శుక్రవారం లోక్సభలో చర్చ జరి గింది. ఈ సందర్భంగా అధికార, ప్రతిప క్షాలు పరస్పరం విమర్శల దాడికి దిగాయి. రఫేల్ వ్యవహారానికి ప్రధాని మోదీదే బాధ్యత అని రాహుల్గాంధీ ఆరోపించారు. విపక్షాల విమర్శలకు రక్షణ మంత్రి నిర్మాలా సీతారామన్ దీటుగా స్పందించారు. దాదాపు 2 గంటల సేపు అంశాల వారీగా వివరణ ఇచ్చారు. కుంభకోణం అనడానికి ఇదేమీ బోఫోర్స్ కాదని, దేశ ప్రయోజనాల దృష్ట్యా తీసుకున్న నిర్ణయమని స్పష్టం చేశారు.

విద్య, వైద్యంపై నిర్లక్ష్యం తగదు: ఉప రాష్ట్రపతి



భానుగుడి సెంటర్ (కాకినాడ పట్టణం): సమా జంలో విద్య, వైద్య మనేది ప్రతి ఒక్క రికీ అవసరమని, వీటి పట్ల నిర్లక్ష్యం వహిస్తే మానవ మనుగడ ఉండ దని ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. కాకినాడ పట్టణం లోని రంగరాయ వైద్యకళాశాల 60వ వసంతోత్స వంతో పాటు పూర్వ విద్యార్థుల సంఘం (రాంకోసా) ఏర్పడి 50 ఏళ్లు పూర్తిచేసుకున్న సందర్భంగా సంయుక్తంగా వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులంతా ఒకే చోట ఇలా కలవడం స్నేహ భావాలకు దోహదపడుతుందన్నారు. స్వచ్ఛ్భారత్ మోదీ కోసం కాదని భారతదేశ భవిష్యత్ కోసమేనన్నారు. విద్యా విధానంలో సమూల మార్పులు తేవాలని కేంద్రం భావిస్తోందన్నారు. ప్రజల్లో ఆంగ్ల భాషపై ఉన్న మోజుతో మాతృభాషకు మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సమాజంలో ప్రస్తుతం 48 శాతం యువతీ, యువకులు మానసిక ఒత్తిడికి గురవుతున్నారన్నారు. వైద్యులు వైద్య సేవలకే పరిమితం కాకుండా యువత పరిణతిపై అవగాహన సదస్సులు నిర్వహించి యువతలో పరివర్తన తేవాలని వైద్యులకు ఆయన సూచించారు.

జనసేన అధినేత పవన్‌ను కలిసిన గంపల గిరిధర్



విశాఖపట్నం, న్యూస్‌లీడర్: జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ కో- ఆర్డినేటర్, విశాఖ దక్షిణనియోజకవర్గం పార్టీ నాయకులు గంపల గిరిధర్ విజయవాడలో జనసేన సమావేశానికి హాజర య్యారు. ఈసందర్భంగా పార్టీ అధినేత పవన్ కల్యాణ్‌ను కలుసు కొని నూతన సంవత్సర శుభా కాంక్షలు తెలిపుతూ నాలుగు సింహాలతో కూడిన బొమ్మను బహూ కరించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ దృష్టికి దక్షిణనియోజ కవర్గంలో పార్టీ పరిస్థితిని వివరించారు. నియోజకవర్గంలో జనసేన బలమైన శక్తిగా ఎదుగు తోందని, జనసేనకు ప్రజా మద్దత్తు అధికంగా వుందని తెలిపారు. రానున్న రోజుల్లో పార్టీ తిరుగులేని శక్తిగా ఎదు గుతుందని తెలిపారు. ఈ సందర్భంగా పవ న్ గిరిధర్‌ను అభినందించారు.



అంతకుముందు జరిగిన సమా వేశంలో పవన్ కల్యాణ్ మాట్లా డుతూ ఎన్నికలకు చాలా తక్కువ సమయం ఉందని... తక్కువ సమ యంలో ఎక్కువ ఫలితాలు వచ్చే సలహాలు ఇవ్వాలని కోరా రు. వ్యక్తిగ తంగా 10 వేల ఓట్లను తెచ్చుకోగల సామర్థ్యం ఉన్న నేతలను జనసేన అక్కున చేర్చుకుం టుందని చెప్పారు. మన సమాజం అనేక కులాలతో ముడిపడి ఉందని... అన్ని కులాలను కలుపుకుని ముందుకు సాగా లని సూ చించారు. ప్రతీ నియోజకవర్గాన్ని ఒక యూనిట్‌గా తీసు కోవడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గానికి సమన్వయ కర్తలను నియ మిస్తామని వారే రానున్న ఎన్నికల్లో జనసేనపార్టీ తరుపున అభ్యర్థులుగా వుంటారని పవన్ స్పష్టం చేశారు. ప్రజల్లో వుంటూ జనసేన పార్టీ సిద్దాం తాలను మరింత విస్తృతంగా ప్రచారం చేయా లని, రానున్న ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పవన్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గంపల గిరిధర్‌తో పాటు విశాఖ జిల్లాకుచెందిన పలువురు జనసేన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

సీతంపేటలో ఏరా స్పోర్ట్ ఫెస్టివల్

సీతంపేట,న్యూస్‌లీడర్: సీతంపేట ఎన్టీఆర్ పార్కులో 13 నుండి 15 తేదీ వరకు ఏరోస్పోర్ట్స్ ఫెస్టివల్ నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఐ టి డి ఏపి ఓ ఎల్ శివ శంకర్ ఒక ప్రకటన లో తెలిపారు. 12 న ప్రారంభ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో దేశంలో నలుమూలల నుండి పైలెట్లు, పర్యాటకులు పాల్గొంటారని ఆయన తెలిపారు. పక్కాగా అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు వివరిం చారు. ఈ కార్యక్రమం సీతంపేట మన్యంలో నిర్వహించడం సంతోషించతగ్గ విషయమన్నారు.

మ్యాచ్‌కు అంతరాయం

సిడ్నీ: ఆసీస్తో జరుగుతున్న చివరి టెస్టు మూడో రోజు ఆటకు వెలు తురు లేమి కారణంగా అంతరాయం కలిగింది. స్టేడియంలో చిరుజ ల్లులు పడుతుండటంతో వెలుతురు తక్కువైంది. దీంతో మ్యాచ్ను నిలిపే శారు. 622 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఛేదనలో ఆసీస్ ప్రస్తుతం గడ్డు పరి స్థితిని ఎదుర్కొంటోంది. ఆరు కీలక వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ప్రస్తుతం పాట్కమిన్స్(25), పీటర్ హాండ్స్కాంబ్(28) క్రీజులో ఉన్నారు. ఇద్దరూ కలిసి 38 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. 84 ఓవర్లు ముగిసే సమయానికి ఆసీస్ ఆరు వికెట్లు కోల్పోయి 236 పరుగులు చేసింది.

పింక్ క్యాప్‌లతో కోహ్లీసేన



సిడ్నీ: ఆసీస్తో సిడ్నీ వేదికగా జరుగుతున్న చివరి టెస్టు మూడో రోజు ఆటలో భాగంగా కోహ్లీసేన గులాబి రంగు టోపీలు ధరించి మైదానంలోకి దిగింది. బ్రెస్ట్ కేన్సర్ మీద అవగాహన కల్పించడానికి టీమిండియా ఆటగాళ్లు గులాబి రంగు టోపీలు ధరించారు. దీంతోపాటు ఆసీస్ మాజీ క్రికెటర్ గ్లెన్ మెక్గ్రాత్ ఫౌండేషన్కు నిధుల సేకరణకు గౌరవ సూచకంగా వీటిని ధరించారు. ఈ విరాళాల సేకరణ కోసం సిడ్నీ టెస్టు మూడో రోజు మ్యాచ్ను 'పింక్ డే'గా నామకరణం చేశారు. దీంతో ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున స్పందన వచ్చింది. సిడ్నీ స్టేడియం గులాబీరంగుతో నిండి పోయింది. పలువురు క్రికెట్ అభిమానులు సైతం గులాబీ రంగు దుస్తులు ధరించి మైదానానికి వచ్చారు. ఈ రోజు సేకరించిన మొత్తాన్ని ఆస్ట్రేలి యా వ్యాప్తంగా బ్రెస్ట్కేన్సర్తో బాధపడుతున్న వారికి మెక్గ్రాత్ ఫౌండేషన్ ద్వారా అందిస్తారు. మెక్గ్రాత్ భార్య జేన్ మెక్గ్రాత్ కేన్సర్తో బాధపడుతూ 2008లో మృతి చెందారు. జేన్ కొన్ని సంవత్సరాల పాటు బ్రెస్ట్ క్యాన్సర్తో బాధపడ్డారు. దీంతో 2005లో మెక్గ్రాత్ ఫౌండేషన్ను ప్రారంభించారు. బ్రెస్ట్ కేన్సర్ బాధితులకు ఈ ఫౌండేషన్ బాసటగా నిలుస్తోంది. అవగా హనా కార్యక్రమాలు నిర్వహించడం, చికిత్స అందించడం వంటి సేవలను ఈ ఫౌండేషన్ అందిస్తోంది.

లోయలో పడ్డ స్కూల్ బస్సు

ఏడుగురు మృతి



సిమ్లా : హిమాచల్ ప్రదేశ్ లోని సిర్మౌర్ జిల్లాలో ఇవాళ ఉదయం ఘోర రోడ్డుప్రమాదం సంభవించింది. స్కూల్ విద్యా ర్థులతో వెళ్తున్న పాఠశాల బస్సు అదుపుతప్పి లోయలో పడిపో యింది. ఈ ప్రమాదంలో ఆరుగు రు విద్యార్థులు, ఒక డ్రైవర్ ప్రాణా లు కోల్పోయారు. మరో 12 మంది విద్యార్థులు తీవ్రంగా గాయ పడ్డారు. క్షతగాత్ర విద్యార్థులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందు తున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధా రించారు. మృతులంతా సంగ్రహ్ పట్టణంలోని డీఏవీ పబ్లిక్ స్కూల్ కు చెందిన విద్యార్థులు. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి.

ఎమ్మెల్యే, ఎంపీ ఇళ్లపై బాంబు దాడులు

కన్నూర్: శబరిమల అయ్యప్పస్వామి ఆలయం లోకి ఇద్దరు మహిళల ప్రవేశంతో కేరళలో రాజుకున్న అలజడి ఇంకా చల్లారలేదు. ఆందోళనలు, దాడులతో కేరళ అట్టుడుకుతోంది. కన్నూర్ జిల్లాలో హింసాత్మక ఘటనలు కొనసాగుతున్నాయి. తలాసరీ ప్రాంత ఎమ్మెల్యే, సీపీఎం నాయకుడు ఏఎన్ షమీర్, బీజేపీ ఎంపీ వి మురళీధరన్ నివాసాలతో పాటు పలుచోట్ల శుక్రవారం రాత్రి బాంబు దాడులు జరిగాయి. షమీర్ ఇంటిపైకి దుండగులు నాటు బాంబులు విసిరారు. ఇరిట్టి ప్రాంతంలో సీపీఎం కార్యకర్త కత్తిపోట్లకు గురయ్యాడు. రాష్ట్రంలో దాడులకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) కుట్రలు చేస్తోందని షమీర్ ఆరోపించారు. కల్లోల పరిస్థితులను సృష్టించి హింసను ప్రేరేపించేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. తన ఇంటిపై దాడి వెనుక సీపీఎం హస్తం ఉందని మురళీధరన్ ఆరోపించారు. ఆందోళనకారుల దాడు ల్లో 99 ఆర్టీసీ బస్సులకు నష్టం వాటిల్లింది. ధ్వం సమై న బస్సులతో ఆర్టీసీ ఉద్యోగులు ర్యాలీ నిర్వ హించారు. కన్నూరు జిల్లాలో ఆర్ఎస్ఎస్ కార్యాల యానికి దుండగులు నిప్పు పెట్టారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో మరిన్ని భద్రతా బలగాలను తరలించారు. హింసాత్మక ఘటనలు కొనసాగే అవకాశముందని నిఘా వర్గాలు హెచ్చరించాయి.

ప్రధాని మోదీ ర్యాలీ వాయిదా

కేరళలో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ రాష్ట్ర పర్యటన వాయిదా పడింది. జనవరి 6న పతనంతిట్టలో జరగాల్సిన ప్రధాని మోదీ పర్యటన ఇతర కార్యక్రమాల కారణంగా వాయిదా పడింది. కేరళలో ప్రస్తుత పరిస్థితులకు, ప్రధాని పర్యటన వాయిదా పడటానికి సంబంధం లేదని బీజేపీ ప్రకటించింది. ఈ ఏడాది దక్షిణాదిలో ప్రధాని మోదీ పాల్గొనబోయే మొదటి రాజకీయ ర్యాలీ ఇదే.



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నియోజకవర్గం తురకశాసనం పాలవలస కొర్లాం గ్రామాలలో పాదయాత్ర





ప్రత్యేక హోదా కోసం మహాధర్నా



డుంబ్రిగుడ.న్యూస్ లీడర్. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని కోరుతూ మండల దేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మండల కేంద్రము డుంబ్రిగుడలో శనివారం మహా ధర్నా నిర్వహించారు. అనంతరం స్థానిక అరుకు పాడేరు రహదారి లో రాస్తా రోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఏపీ కి కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన విభజన హామీ లను నెరవేర్చాలని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.అలాగే ఏపీ కి ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు.విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశా రు. వెనుకబడిన ప్రాంతాల కు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరిం చారు.ఈకార్యక్రమంలో మండల దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్ కోటలో సిపిఎం.. సిపిఐ..జనసేన ర్యాలీ


విజయనగరం : నూతన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని బలపరచాల ని కోరుతూ.. సిపిఎం, సిపిఐ, జనసేన ల ఆధ్వర్యంలో విజయనగరం ఎస్ కోటలో శనివారం సదస్సు ర్యాలీ నిర్వహించారు. ఎస్ కోట నియో జకవర్గం అభివృద్ధికి తోడ్పడాలని, నూతన రాజకీయ ప్రత్యామ్నాయాన్ని బలపరచాలనే నినాదాలతో ర్యాలీ కొనసాగింది.

జమ్ము-కాశ్మీర్ జాతీయ రహదారి మూసివేత

జమ్ము కాశ్మీర్: జమ్ము కాశ్మీర్ జాతీయ రహదారిని మూసివేశారు. జమ్ము కాశ్మీర్లో భారీగా మంచు కురుస్తుండటంతో రహదారి మొత్తం మంచు నిండిపోయింది. వాహనాలు వెళ్లడానికి ఆస్కారం లేని పరిస్థితి ఏర్పడింది. దీనితో రహదారిని మూసివేశారు.

రక్షణరంగాన్ని రాజకీయం చెయ్యవద్దు

- రఫేల్‌పై జెపీసీ దర్యాప్తు జరగాలి
- హెూదా అడిగితే లాఠీఛార్జా?
- జైట్లీ వెటకారం హర్షణీయం కాదు...
- లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి



విజయవాడ: ప్రపంచదేశాలతో సమానంగా పోటీపడి అభివృద్ధి సాధిస్తున్నామని చెప్తున్న పాలకు లు దేశరక్షణరంగంలోని విశ్వసనీయత గౌరవం మంటగలిపేలా, ఇరుగుపొరుగు దేశాలు నవ్వుకునేలా వ్యవహరిస్తున్నాయని ప్రజలు ఆవేదన చెందు తున్నారని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడుభీశెట్టి బాబ్జీ అన్నారు. విజయవాడ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రధాని మోడీ ఆయన సహచర మంత్రివర్గం నిరంకుశ పోకడలతో పాలన సాగిస్తున్నారని రఫేల్ యుద్ధవిమానాల కొనుగోలులో జరిగిన అవినీతిపై పార్లమెంట్ సాక్షిగా (జెపీసీ) సంయుక్త పార్లమెం టరీ సంఘంచే దర్యాప్తు చేయించి వాస్తవాలు ప్రజలముందు పెట్టాలని, కీలకమైన ప్రజా సమస్యలను చర్చించవలసిన పార్ల మెంట్‌లో రఫేల్ యుద్ధవిమానాలపై అధికార, విపక్షాల మధ్య మాటల యుద్ధం జరుగుతోందని విమర్శించారు. రక్షణరం గంపై జరుగుతున్న రగడపై ఇతరదేశాల రక్షణరంగాల ప్రముఖులు నవ్వుకుంటున్నారని హెూదాతో ఏపీ న్యాయం చేయమని కోరుతూ ధర్నా చేస్తున్న వారిపై ఢిల్లీలో అత్యంత అమానుషంగా లాఠీఛార్జ్ చెయ్యడంపై రాష్ట్రంలోని బీజేపీ నేతలు ప్రజలకు ఏమి చెపుతారని ప్రశ్నించారు. హెూదా ఇవ్వాలని కోరుతూ సీపీఐ, సీపీఎం, హెూదాసాధన సమితి, ప్రజాసంఘాల ప్రతినిదులు కేంద్రఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీని కోరడానికి వెళితే మన నేతలతో వెటకారం చెయ్య డం, కేరళా, తమిళనాడు నిధులు కోతవేసి ఇవ్వమం టారా అని రెచ్చగొట్టేలా వ్యవహరించడం ఎంతమా త్రం సమర్ధనీయం కాదన్నారు. దీనితో జైట్లీ విజ్ఞత లేని నాయకుడిగా ప్రవర్తించారని ఆయన విమర్శించారు.

6 7 తేదీల్లో రాష్ట్రస్థాయి సమావేశాలు : దేశంలో రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై, రాష్ట్ర విభజన నేపథ్యంలో కేంద్రంఇచ్చిన హామీలు తదితర అంశా లపై రాష్ట్రస్థాయి సమావేశంలో చర్చించడానికి లోక్‌సత్తా పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ జయప్రకాష్‌నారాయణ్ రెండురోజుల సదస్సులో పాల్గొంటారనాన్నరు. ఈ సమావేశంలో పార్టీనా యకులు తుమ్మల లక్ష్మి, బండారు పూర్ణచంద్రరావు, రవితేజ, పరిశ సుబ్బారావు, ఫణి, చందూ, తదితరులు పాల్గొన్నారు.

రైల్వేలో 13,847 పోస్టులు

న్యూఢిల్లీ: రైల్వే శాఖ 13వేలకు పైగా భర్తీకి శు క్రవారం నోటిఫికేషన్ జారీ చేసింది. దేశవ్యాప్తంగా వివిధ జోన్లలో ఖాళీగా ఉన్న జూనియర్ ఇంజినీర్ (జేఈ), జూనియర్ ఇంజినీర్స్(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), డిపో మెటీరియల్ సూపరింటెండెంట్(డీఎంఎస్), కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్(సీఎంఏ) పోస్టులు ఇందులో ఉన్నాయి. ఈ పోస్టుల వేతన స్కేలు రూ.35,400 నుంచి రూ.1,12,400గా ఉంది. '13,847 పోస్టులకు ఆర్ఆర్బీసైట్లో నోటిఫికేషన్ ఇచ్చింది. జూనియర్ ఇంజినీర్ల పోస్టులకు సంబంధిత సబ్జెక్టులో మూడేళ్ల డిప్లొమా లేదా గుర్తింపు పొందిన సంస్థ నుంచి ఇంజినీరింగ్ చేసి ఉండాలి. డిపో సూపరింటెండెంట్ పోస్టులకు గుర్తింపు పొందిన వర్సిటీ/ సంస్థ నుంచి ఇంజినీరింగ్లో మూడేళ్ల డిప్లొమా చేసిన వారు అర్హులు లేదా సంబంధిత సబ్జెక్టులో ఇంజి నీరింగ్ డిగ్రీ చేసిన వారు అర్హులే. జూనియర్ ఇంజినీర్(ఐటీ)పోస్టులకు పీజీడీసీఏ/ బీఎస్సీ (కంప్యూటర్ సైన్స్)/ బీటెక్ (కంప్యూటర్ సైన్స్)/ డీవోఈఏసీసీ 'బీ'లెవెల్ మూడేళ్ల కోర్సు లేక గుర్తింపు పొందిన వర్సిటీ/సంస్థ నుంచి తత్సమాన కోర్సు చేసిన వారు అర్హులు. కెమికల్ అండ్ మెటలర్జికల్ అసిస్టెంట్ పోస్టుకు ఫిజిక్స్, కెమిస్ట్రీతో బ్యాచిలర్ డిగ్రీ చేసిన 45 శాతం మార్కులు పొందిన వారు అర్హులు. ఈ 2వ దశ రిక్రూట్మెంట్ పరీక్ష దరఖాస్తుకు ఆఖరి తేదీ జనవరి 31' అని పేర్కొంది. ఈ పోస్టులకు జనవరి 1, 2019 నాటికి 18%-%33 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారు అర్హులని నోటిఫికేషన్లో తెలిపింది.



సంచలన వార్తా పత్రిక
లీడర్

విశాఖపట్నం

ఆదివారం 6-1-2019


తపస్వీమూర్తి... దర్శనీయమూర్తి... రాజయోగిని

దాదీ జానకి



సువిశాల సుందర విశాఖకు సుమంగళ శుభాగమనం

5,6 తేదీల్లో బ్రహ్మకుమారీస్ రజతోత్సవాలు



103 సంవత్సరాల శతాధిక ఆధ్యాత్మిక యువనేత. 83 సంవత్సరాలు త్యాగం, తపస్సు, అనంతసేవల ప్రత్యక్ష సాక్షాత్కారమూర్తి. విశ్వవ్యాప్తమైన ప్రపంచ స్త్రీ ఆధిపత్య, ఆధ్యాత్మిక, సంస్థ ముఖ్య అధినాయకి. అంతర్జాతీయ సుపరిచిత ఆధ్యాత్మిక మహోన్నత వ్యక్తిత్వం. 130కి పైగా దేశ, విదేశాలలో ఆధ్యాత్మిక సుగంధాన్ని వ్యాపింపచేసిన అకుంఠిత సాధకురాలు.ప్రపంచంలో గల అనేక విశ్వాసములు సమూహమునందు ఒక ప్రత్యేక విధి విధాత. హక్కులు, మానవత్వం,అంతర్జాతీయ ప్రత్యేక అనుసంధాత. ప్రపంచ ఆరోగ్య పరిరక్షణ కోసం స్థాపించిన 'జానకి ఫౌండేషన్' ముఖ్య వ్యవస్థాపక అధ్యక్షురాలు. అనేక ఐక్యరాజ్యసమితి పురస్కారాలు, సత్కారాలు అందుకున్నారు. స్పష్టమైన , సుదీర్ఘ దృష్టిగల వీరు, ఈ నాటి వరకు మానవాళి సేవలో అలసటలేని ప్రయాణం చేస్తున్న ప్రపంచ సందర్శకురాలు. వ్యక్తిగతమైన ఆదరణ, ప్రేమలను పంచడంలో సువిశాల బుద్ధిగల కరుణామూర్తి.







"హార్మోని హౌస్" రాజయోగ

నూతన భవన ప్రారంభోత్సవం



పలువురు ప్రముఖులు హాజరు

విశాఖపట్నం, న్యూస్‌లీడర్

బ్రహ్మకుమారీల రాజయోగ సేవా కేంద్రం (మహారాణిపేట) 25 సంవత్సరాలు పూర్తిచేస్తుకున్న సందర్భంగా ఈ శని, ఆదివారం నాడు రెండు రోజులు పాటు రజిత ఉత్సవాలు జరుపుకుంటోంది. ఇందులోభాగంగా ఎ.బి.సి. హాస్పిటల్ ఎదురుగా "హార్మోని హౌస్" అనే పేరుతో నూతన నాల్గు అంతస్థుల రాజయోగ భవనం ప్రారంభోత్సవం జరగనుంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బ్రహ్మకుమారీస్ రాజయోగిని జానకిదాదీ పాల్గొనితన సువర్ణహస్తాలతో ప్రారంభిం చనున్నారు. ఈ కార్యక్రమంలో ముంబాయి నుండి ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర జోన్ ఇన్‌ఛార్జ్ రాజయోగిని సంతోషిదాదీ, హైదరాబాద్ గచ్చిబౌలీ శాంతిసరోవర్ రిట్రీట్ సెంటర్ డైరక్టర్ రాజయోగిని కులదీప్ హాజరు కానున్నారు. కార్యక్రమంలో పలువురు నగర ప్రముఖులు, బ్రహ్మకుమారీ, బ్రహ్మకుమారులను కలిసి ప్రేరణాత్మక మైన సందేశమివ్వనున్నట్టు రాజయోగిని కులదీపు, బీకే శివలీల, బీకే రామేశ్వరరావు తదితరులు వివరించారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నగర వాసులు పాల్గొని, తరించవలసిందిగా ఆహ్వానించారు.

హార్మోని హౌస్

ఎంతో ప్రతిష్టాత్మంగా ఏర్పాటుచేసిన హార్మోని హౌస్ ఎన్నో విశిష్టతలతో కూడుకున్నది.నాలుగు అంతస్థుల ఈ రాజయోగ భవనంలో రాజయోగ జ్ఞాన శిబిరంలు, వివిధ వర్గాలకు సంబంధించిన సాంఘిక, సామాజిక, ఆధ్యాత్మిక, విద్య, యువత, మహిళలు, పిల్లలకు, రైతులు, నావికాదళం, ఎయిర్‌పోర్టు , వ్యాపారస్థులకు, పారిశ్రామికవేత్తలకు, ఆటగాళ్లకు, డాక్టర్లు, లాయర్లు, జడ్జీలు, నర్సులు, సెక్యూరిటీ,టూరిజం, సైంటిస్టులు, ఇంజనీర్లు, మీడియా, ఆర్టిస్టులు రాజకీయ నాయకులు తదితరులకు జీవన విలువలతో కూడిన ఉచిత రాజయోగ శిక్షణా కార్యక్రమాలు ప్రతి నిత్యం నిర్వహించనున్నారు.







Printed, Published and Owned by V.V.Ramana Murthy and Printed at LEADER PRESS, 58-14-109/5, Block No. 113 A, VUDA Layout, Marripalem, Visakhapatnam - 530009, A.P. and Published at 47-10-7/3, Diamond Park Junction, Visakhapatnam - 530016, A.P.
EDITOR - V.V. RAMANA MURTHY, RNI NO: 72163/99, Registered Postal Regd. No. - VSP/211/2015-17 E-MAIL andhraleader@gmail.com, Telephone Nos. 0891-6660909, 93485 50909